VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI
QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628184, 27674037
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 14, పేజీలు - 08

ఆదివారం, జూన్ 15, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

NEWS
- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

# నో పవర్.. నో థ్రస్ట్..

# గోయింగ్ డౌన్.. మేడే మేడే

## - పైలట్ చివరి నాలుగు మాటలివే



**గాంధీనగర్ (ప్రశ్న న్యూస్)** అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. 242 మందితో అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన నిమిషాల్లోనే కుప్పకూలింది. ఈ ఘటనలో ఒక్క ప్రయాణికుడు తప్ప మిగిలిన అందరూ చనిపోయారు. విమానం క్రాష్ కావడానికి ముందు ఎయిర్ ఇండియా పైలట్ సుమిత్ సభర్వాల్ అహ్మదాబాద్ విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ)కి అత్యవసర సమయాల్లో చేసే మేడే కాల్ చేశారు. 'నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్.. మేడే మేడే' అంటూ పైలట్ సుమిత్ ఏటీసీకి సందేశం పంపాడు. విమానంలో పవర్ లేదని కమ్యూనికేషన్ లైన్ కూడా చాలా బలహీనంగా ఉందని ఏటీసీకి వివరించాడు. పైలెట్ సుమిత్ పంపిన ఈ 5 సెకన్ల సందేశం ఏటీసీలో రికార్డ్ అయ్యింది. ఏటీసీ తిరిగి స్పందించగా అక్కడ నుంచి ఎలాంటి రెస్పాన్స్ లేదు. ఏటీసీకి మేడే కాల్ చేసిన నిమిషాల వ్యవధిలోనే ఫ్లయిట్ క్రాష్ అయ్యింది. కాగా, గుజరాత్ లో ఘోర విమాన ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని

2లో..

విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష



2లో..

# జీ7 సమ్మిట్‌కు ప్రధాని మోడీ

## - 5 రోజుల పాటు 3 దేశాల పర్యటన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేటి నుంచి ఐదు రోజుల విదేశీ పర్యటనకు బయలుదేరనున్నారు. 3 దేశాలలో పర్యటించనున్నారు. ప్రధాని ముందుగా సైప్రస్‌కు వెళ్తారు. అక్కడ వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఆ తర్వాత కెనడాకు చేరుకుని జీ7 సమ్మిట్‌లో పాల్గొననున్నారు. దీనితో పాటు ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం చర్చలు జరపనున్నారు. పర్యటన మూడో దశలో ప్రధాని మోడీ జూన్ 18న క్రొయేషియాకు వెళ్లి జూన్ 19న భారత్‌కు తిరిగి రానున్నారు. ప్రధాని మోడీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటనలో ఉండనున్నారు. రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్, కెనడా, క్రొయేషియాను అధికారికంగా సందర్శించనున్నారు. ఈ పర్యటన మూడు దేశాలతో భారత ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి, యూరోపియన్ యూనియన్, ప్రపంచ వేదికలలో భారత పాత్రను మరింత చురుకుగా చేయడానికి ఒక కీలక అడుగుగా పరిగణించబడుతుంది.

### - సైప్రస్ పర్యటన ఇలా..

రిపబ్లిక్ ఆఫ్ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలైడ్స్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోడీ జూన్ 15-16న సైప్రస్‌కు అధికారిక పర్యటనకు వెళ్తారు. గత రెండు దశాబ్దాలలో భారత ప్రధానమంత్రి సైప్రస్‌కు వెళ్లడం ఇదే మొదటిసారి అవుతుంది. నికోసియాలో ప్రధానమంత్రి మోడీ అధ్యక్షుడు క్రిస్టోడౌలైడ్స్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. లిమాసోల్‌లో వ్యాపార నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యధరా ప్రాంతం, యూరోపియన్ యూనియన్‌తో భారతదేశ భాగస్వామ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఉపయోగపడుతుంది.

2లో..

# బనకచర్ల పేరుతో ఏపీ జలదోపిడి

## - హరీష్ రావు ఆరోపణలు

- బనకచర్ల మరో పోతిరెడ్డిపాడు అవుతుందని హరీశ్ రావు ఆందోళన
- సహకరిస్తున్న బీజేపీ - కాంగ్రెస్ మౌనంగా ఉంటుందన్న హరీశ్
- రాష్ట్ర ప్రయోజనాల కంటే కేసులపైనే ప్రభుత్వానికి ధ్యాస అని ఆరోపణ
- నిధులు, నదుల విషయంలో తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని వ్యాఖ్య




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నది నుండి 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా కృష్ణా, పెన్నా బేసిన్‌లకు తరలించడం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తోందని ఆరోపించారు. ఇది ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్, 2014 ఉల్లంఘన అని హరీష్ రావు ఆరోపించారు. ఈ ప్రాజెక్టుకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), ఎపెక్స్ కౌన్సిల్ నుంచి అనుమతులు తీసుకోలేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నీటి హక్కుల గురించి నీతి ఆయోగ్ సమావేశంలో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

2లో..

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా

# దక్షిణాఫ్రికా

### - 27 ఏళ్ల ఎదురుచూపులకు తెర




**లార్డ్స్ (ప్రశ్న న్యూస్)** ఐసీసీ ఈవెంట్‌లో టైటిల్ కోసం 27 ఏళ్లుగా కొనసాగిస్తున్న నిరీక్షణకు దక్షిణాఫ్రికా ముగింపు పలికింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025 ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో 27 ఏళ్ల తర్వాత ఐసీసీ టైటిల్ సాధించింది. ఇకపై తాము 'ఛోకర్స్' కాదని ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ అయింది.

2లో..

# అధికారులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

## - సర్వేల ఎఫెక్ట్‌ఏనా.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. అలాగే తాజాగా సంక్షేమంపైనా ఫోకస్ పెట్టింది. అయినా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా అధికారుల తప్పిదాలు ప్రభుత్వానికి చుట్టుకుంటున్నాయి. ఈ ప్రభావం తాజాగా వెలువడిన సర్వేల్లో కనిపించింది. దీంతో సీఎం చంద్రబాబు అలర్ట్ అయినట్లు కనిపిస్తోంది. సీఎం చంద్రబాబు ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్ష చేశారు. ఇందులో ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని తేల్చిచెప్పారు. జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలన్నారు. అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని చంద్రబాబుకు అధికారులు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని సీఎం సూచించారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మరోవైపు వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించడం మరింత మెరుగ్గా జరగాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై

2లో..

## దుబాయ్‌లో 67 అంతస్తుల

# భవనంలో మంటలు

### - గంటల పాటు శ్రమించి వేలాదిమంది తరలింపు

2లో..



# రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?

## - ప్రభుత్వంపై జగన్ విమర్శ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడి చేయించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు శనివారం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ ట్వీట్ చేశారు. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో రైతులను పరామర్శించి భరోసా చెప్పేందుకే తాను అక్కడికి వెళ్లానని జగన్ తెలిపారు. తన పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారని జగన్ తెలిపారు. అయితే, తాము వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళ్లు విసిరి గలాటా చేయించారని ఆరోపించారు. ఈ రాళ్ల దాడి వెనకున్న పన్నాగాన్ని

2లో..

# ఘనంగా గద్దర్ ఫిల్మ్ అవార్డుల వేడుక

## - విన్నర్‌కు సిల్వర్ మెమెంటో, రూ.5 లక్షల ప్రైజ్ మనీ

- హైదరాబాద్ హైటెక్స్‌లో వైభవంగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి చేతుల మీదుగా అవార్డుల అందజేత
- 'పుష్ప-2' చిత్రానికి ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్‌కు పురస్కారం
- ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమ దర్శకుడిగా నాగ్ అశ్విన్ (కల్కి)
- ఉత్తమ హిస్టారికల్ ఫిల్మ్‌గా 'రజాకార్', ఉత్తమ తొలి చిత్రంగా 'కమిటీ కుర్రోళ్లు'



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దర్ అవార్డుల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరై, చలనచిత్ర రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందజేశారు. ప్రముఖ నటుడు అల్లు అర్జున్ 'పుష్ప-2' సినిమాలో కనబరిచిన అద్భుతమైన నటనకు గాను ఉత్తమ నటుడిగా తెలంగాణ ప్రభుత్వ గద్దర్ అవార్డును అందుకున్నారు. ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలతో పాటు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభించిన విషయం తెలిసిందే. ఈ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన స్వీకరించారు.
ఈ వేడుకలో పలు విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఉత్తమ నటిగా నివేదా థామస్ ఎంపికయ్యారు. 2024 సంవత్సరానికి గాను 'కల్కి' చిత్రానికి దర్శకత్వం వహించిన నాగ్ అశ్విన్ ఉత్తమ దర్శకుడిగా పురస్కారం అందుకున్నారు. చారిత్రక కథాంశంతో తెరకెక్కిన 'రజాకార్' చిత్రం ఉత్తమ చారిత్రాత్మక చిత్రంగా నిలవగా, 'కమిటీ కుర్రోళ్లు' ఉత్తమ తొలి చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డును నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. 'కాంతారావు ఫిల్మ్ అవార్డు'ను విజయ దేవరకొండ, 'బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు'ను సుకుమార్, 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను యండమూరి వీరేంద్రనాథ్, 'నాగిరెడ్డి అండ్ చక్రపాణి ఫిల్మ్ అవార్డు'ను అట్లూరి పూర్ణ చంద్రరావు, 'పైడి జైరాజ్ అవార్డు'ను మణిరత్నం అందుకున్నారు.

# ఇరాన్ కు చావు దెబ్బ

## - చమురు శుద్ధి కేంద్రాలు ధ్వంసం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఇరాన్ లోని అణు కేంద్రాలు, వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సైన్యం దాడులకు పాల్పడుతోంది. మరోవైపు ఇజ్రాయెల్ దాడులను ఇరాన్ సైన్యం తిప్పికొడుతోంది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధం ఉదృతంగా మారింది. ఇప్పటికే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ కు చెందిన కీలక సైన్యాధికారులు, శాస్త్రవేత్తలు మృతి చెందారు. ఇజ్రాయెల్ మరోసారి జూన్ 14న ఇరాన్ పై క్షిపణులతో దాడులు చేపట్టింది. కాంగన్ లోని సౌత్ పోర్ట్ సిటీ వద్ద గల సౌత్ పార్స్ చమురు శుద్ధి కేంద్రంపై ఇజ్రాయెల్ డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఇరాన్ ఆయిల్ అండ్ సహజ వాయువు కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులు చేయడం

2లో..

# కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



**అమరావతి (ప్రశ్న న్యూస్)** శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది.

2లో..

## నో పవర్.. నో థ్రస్ట్..

# గోయింగ్ డౌన్.. మేడే మేడే

మేఘాని ప్రాంతంలో చెట్లను ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం (జూన్ 12) మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్లను ఢీకొని బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ బిల్డింగ్ పై కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలోని ఒక ప్రయాణికుడు తప్ప మిగిలిన అందరూ సజీవ దహనమయ్యారు. మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. భారత దేశ విమానయాన చరిత్రలోనే అత్యంత ఘోర విషాదాల్లో ఒకటిగా నిల్చిన ఈ ప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. అధికారులు ఇప్పటికే ఘటన స్థలం నుంచి విమానంలోని బ్లాక్ బాక్స్ సేకరించి విశ్లేషిస్తున్నారు. ఫ్లయిట్ క్రాష్ కావడానికి గల కారణమేంటి విమానం కుప్పకూలడానికి ముందు కాక్ పిట్ లో జరిగిన సంభాషణ గురించి ఆరా తీస్తున్నారు.

### విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష

- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హోంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు, నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# ఇరాన్ కు చావు దెబ్బ

ఇదే తొలిసారి కావడం గమనార్హం. సౌత్ పార్స్ ఫేజ్ లోని 14 ఆయిల్ రిఫైనరీలపై ఇజ్రాయెల్ డ్రోన్ లు విరుచుకుపడ్డాయి. దీంతో ఈ చమురు శుద్ధి కేంద్రాలన్నీ ధ్వంసం అయ్యాయి.
ఇరాన్ లోని చమురు శుద్ధి, సహజ వాయువు ఉత్పత్తి కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఇజ్రాయెల్ పథకం రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ లోని చమురు శుద్ధి కేంద్రాలపై దాడుల నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉంది. దీంతో ఈ ఘర్షణలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో టెహ్రాన్ లోని ఇరాన్ న్యూక్లియర్ ప్రాజెక్టులో భాగమైన 9 మంది సీనియర్ శాస్త్రవేత్తలను హతం చేసినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాయి. అణ్వాయుధాలను తయారు చేస్తున్న ఈ న్యూక్లియర్ ప్రాజెక్ట్ పై దాడికి పాల్పడినట్లు సమాచారం ఇచ్చింది. ఇక ఇజ్రాయెల్ జూన్ 13న జరిపిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందినట్లు తెలుస్తోంది. 329 మందికి గాయాలైనట్లు సమాచారం.

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. "ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం



**తిరుపతి :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 09.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు.ఉదయం 7 – 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 – 8.55 గం.ల మధ్య రథారోహణం, 8.55– 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 09.00 – 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు.సా. 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 07.00 – 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు. **జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం :** జూన్ 15 ఆదివారం ఉదయం 08.00– 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 – 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 – 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00– 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 – 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# జీ7 సమ్మిట్‌కు ప్రధాని మోడీ

### - కెనడా పర్యటన.. ఆరోసారి జీ-7 సమ్మిట్‌కు హాజరు

పర్యటన రెండో దశలో ప్రధాని మోడీ కెనడాకు చేరుకుంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ జూన్ 16–17న కననాస్కిస్‌లో జరగనున్న జీ–7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ప్రధానమంత్రి మోడీ వరుసగా ఆరోసారి జీ–7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సదస్సులో ప్రధాని మోడీ జీ–7 దేశాలు , ఆహ్వానించబడిన ఔట్రీచ్ దేశాలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో శక్తి భద్రత, సాంకేతికత, ఆవిష్కరణ, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీకి సంబంధించిన సమస్యలపై చర్చలు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి అనేక ద్వైపాక్షిక సమావేశాలను కూడా నిర్వహిస్తారు.

### - క్రొయేషియాలో భారత ప్రధానమంత్రి మొదటి పర్యటన

పర్యటన చివరి దశలో ప్రధాని మోడీ జూన్ 18న క్రొయేషియాకు అధికారిక పర్యటనకు వెళ్తారు. రిపబ్లిక్ ఆఫ్ క్రొయేషియా ప్రధానమంత్రి ఆండ్రే ప్లేంకోవిచ్ ఆహ్వానం మేరకు ఇది భారత ప్రధాని మొదటి పర్యటన అవుతుంది. ఇది రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన విజయం అవుతుంది. ప్రధాని మోడీ క్రొయేషియా ప్రధాని ప్లేంకోవిచ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలనోవిచ్‌తో సమావేశమవుతారు. ఈ పర్యటన యూరోపియన్ యూనియన్ భాగస్వామ్య దేశాలతో భారత సంబంధాలను మెరుగుపరుస్తుంది. క్రొయేషియా పర్యటన అనంతరం జూన్ 19న ప్రధాని మోడీ తిరిగి భారత్‌కు రానున్నారు.

# బనకచర్ల పేరుతో ఏపీ జలదోపిడి

కేంద్రం బనకచర్ల ప్రాజెక్టుకు 50 శాతం నిధులను గ్రాంట్‌ల రూపంలో ఇస్తూ, మిగిలిన నిధులను ఎఫ్‌ఆర్బీఎం పరిమితుల మినహాయింపు ద్వారా సేకరించడానికి అనుమతిస్తోందని అన్నారు. అదే సమయంలో తెలంగాణకు కాళేశ్వరం, సీతారామ, పాలమూరు వంటి ప్రాజెక్టులకు ఇలాంటి సహాయం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి, భక్త రామదాసు వంటి ప్రాజెక్టులను నిలిపివేయడానికి అభ్యంతరాలు వ్యక్తం చేశారని, కానీ ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టును అనుమతులు లేకుండా ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ 200 టీఎంసీల గోదావరి నీటిని తరలించడం వల్ల తెలంగాణకు గణనీయమైన నీటి కొరత ఏర్పడుతుందన్నారు. ఇది పాలమూరు, కల్వకుర్తి, దిండి, నాగార్జునసాగర్ ఆయకట్టు వంటి ప్రాంతాలను ప్రభావితం చేస్తుందని హెచ్చరించారు. గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ ప్రకారం, తెలంగాణకు 959 టీఎంసీల నీటి వాటా ఉన్నప్పటికీ, ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ నీటిని కోల్పోతుందని ఆయన అన్నారు. బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవడానికి బీఆర్‌ఎస్ తరపున సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఈ సమస్యపై చర్చించడానికి తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం మరియు అన్ని పార్టీల సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలోని సీడబ్ల్యూసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కేంద్రం ద్వంద్వ వైఖరిని బహిర్గతం చేస్తామని ప్రకటించారు రాష్ట్ర ప్రభుత్వం జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించాలని, ప్రధానమంత్రిని కలిసి ఈ ప్రాజెక్టును ఆపాలని డిమాండ్ చేయాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు బంద్ ఆపాలని, చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దని హితవు పలికారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు మౌనం వీడాలని చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోవాలని సూచించారు.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా

ఆ తర్వాత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా స్వల్ప స్కోరుకే కుప్పకూలింది. కేవలం 138 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియాకు అమూల్యమైన 74 పరుగుల ఆధిక్యం లభించింది. దీంతో ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాదే పైచేయిలా కనిపించింది. కానీ రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ఓ దశలో ఆస్ట్రేలియాకు స్కోరు 80 పరుగులు కూడా కాకముందే ఏడు వికెట్లు పడగొట్టారు. దీంతో దక్షిణాఫ్రికా పైచేయి సాధించినట్లు కనిపించింది. ఆ తర్వాత మిచెల్ స్టార్క్ సంచలన బ్యాటింగ్‌తో ఆస్ట్రేలియా అనుకున్నదానికంటే ఎక్కువ స్కోరే చేసింది. స్టార్క్ హాఫ్ సెంచరీతో జట్టు స్కోరు 207 పరుగులకు చేరింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యంతో కలిసి దక్షిణాఫ్రికా ముందు 282 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే ఆలౌట్ అయిన దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ దక్షిణాఫ్రికా అద్భుతం చేసింది. ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్ ఎయిడెన్ మార్‌క్రమ్ సెంచరీతో సత్తాచాటాడు. ఆస్ట్రేలియా పేస్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ మొండిగా బ్యాటింగ్ చేసిన ప్రొటీస్ ప్లేయర్ సెంచరీ కొట్టాడు. అతడికి కెప్టెన్ టెంబా బవూమా కూడా సహకరించాడు. దీంతో ఆస్ట్రేలియా నిర్దేశించిన 282 పరుగుల లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఎయిడెన్ మార్‌క్రమ్ (136), టెంబా బవూమా (66) హీరోలుగా నిలిచారు. ఈ ఫలితంతో డబ్ల్యూటీసీలో కొత్త ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా నిలిచింది. తొలి ఫైనల్‌లో న్యూజిలాండ్, రెండోసారి ఫైనల్‌లో ఆస్ట్రేలియా విజేతగా నిలిచాయి.

# అధికారులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే ఉచిత ఇసుక విధానంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు.పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్‌ఎస్ ద్వారా తెలిపారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది చెప్పారు.

ఆస్పత్రుల్లో సేవలపై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ సేవల్లో రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు. ఆలయాల్లో దర్శనం బావుందని 68 శాతం , సౌకర్యాలు బావున్నాయని 63.6 శాతం , ప్రసాదం నాణ్యత బావున్నాయని 77.7 శాతం భక్తులు చెప్పారు. ఆర్టీసీలో శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యంపై 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం–రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం సమయపాలనపై, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన పై, 69.7 శాతం భద్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# దుబాయ్‌లో 67 అంతస్తుల భవనంలో మంటలు

దుబాయ్ (ప్రశ్న న్యూస్) దుబాయ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. నగరంలోని ప్రఖ్యాత 'టైగర్ టవర్'గా పిలువబడే 67 అంతస్తుల 'మెరీనా పినాకిల్' నివాస భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో భవనంలోని నివాసితులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, సహాయక బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. దుబాయ్ మీడియా కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. భవనంలోని 764 ఫ్లాట్‌లలో నివసిస్తున్న సుమారు 3,820 మందిని అత్యంత వేగంగా, సురక్షితంగా బయటకు తరలించారు.

అగ్నిమాపక సిబ్బంది దాదాపు ఆరు గంటల పాటు అవిశ్రాంతంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రమాద స్థలంలో అంబులెన్సులు, వైద్య సిబ్బందిని కూడా మోహరించారు. అదృష్టవశాత్తూ ఈ భారీ అగ్నిప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అధికారులు, నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. నిరాశ్రయులైన వారికి తాత్కాలిక వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దుబాయ్ మీడియా కార్యాలయం (డీఎంవో) ఒక ప్రకటనలో తెలిపింది.

# రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?

అర్థం చేసుకున్న ప్రజలు, రైతులు అత్యంత సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. రాళ్ల దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలు, రైతులపైనే పోలీసు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది అంటూ జగన్ ట్వీట్ చేశారు. ఆ నలభై మంది టీడీపీ కార్యకర్తలపై అక్కడున్న 40 వేల మంది ప్రజలు తిరగబడి ఉంటే ఏం జరిగి ఉండేదని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి, అన్యాయాన్ని సరిదిద్దాలని కోరితే తానేదో విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆరోపించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించండి

### - మాజీ సర్పంచుల వేడుకోలు

**హైదరాబాద్** పెండింగ్ బిల్లులు విడుదల చేయాలంటూ మాజీ సర్పంచులు వినూత్న రీతిలో నిరసనకు దిగారు. హైదరాబాద్ ఖైరతాబాద్ లోని తెలంగాణ సర్పంచుల జేఏసీ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు చేపట్టిన మాజీ సర్పంచులు... కమిషనర్ లేకపోవడంతో కార్యాలయం గేటు కు వినతిపత్రాన్ని ముడుపు కట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ యాదయ్య గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించామని అంటుందని... కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులను విడుదల చేశారన్నారు. తాము అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే , తమకు ఇవ్వకండ కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి అంటున్నారని ... ముందు తమ పెండింగ్ బిల్లులు చెల్లించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

## ఈ ఏడాదిలో రక్తహీనత

# తగ్గించాలన్నదే లక్ష్యం

### - రక్తహీనతపై రాష్ట్రస్థాయి శిక్షణ

**హైదరాబాద్** రాష్ట్రంలో ఈ ఏడాది రక్తహీనతను(ఎనీమియా) తగ్గించాలన్న లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలపై రాష్ట్ర స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని ఎనీమియా ముక్త్ భారత్ రాష్ట్ర నోడలాఫీసర్ డాక్టర్ ఎల్‌బియస్‌హెచ్ దేవి అన్నారు. ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని హాయ్ ల్యాండ్లో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శుక్రవారం నాడు నిర్వహించిన శిక్షకులకు శిక్షణా కార్యక్రమం(ఒసీ)లో ఆమె మాట్టాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, విద్యాశాఖలకు చెందిన అధికారులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారులు, డిపిహెచ్ ఎన్వోలు, ఆర్బీయస్కె పీఓలు దాదాపు 150 మంది హాజరయ్యారు. వీరినుద్దేశించి ఆమె మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎనీమియా నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ తీసుకున్న వారు వారివారి జిల్లాల్లో కింది స్థాయి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన వారు నేర్చుకున్న విషయాలన్నీ కింది స్థాయి వారికి వివరంగా చెప్పి అవగాహన కలిగించాలన్నారు. ఎనీమియా గుర్తించడానికి క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్‌ను పూర్తి చేసి సత్వరం చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖకు సహకరించాలని ఆమె కోరారు. రక్త హీనత ఉన్న 5–9 ఏళ్ల మధ్య వయసున్న వారు రోజూ ఒక మాత్ర చొప్పున రెండు నెలలపాటు, అలాగే కౌమార దశలో (10–19 ఏళ్ల మధ్య వయసున్న వారు) వారు రోజుకొక మాత్ర చొప్పున మూడు నెలల పాటు కచ్చితంగా వాడాలన్నారు. రక్తహీనత లేని 5–9 మరియు, 10–19 వయసు వారు వారానికొక మాత్ర తప్పనిసరిగా ఐరన్ మాత్ర వేసుకోవాలి. సంబంధిత ఎఎన్ఎం హిమోగ్లోబిన్ స్థాయిని పరీక్షించాలన్నారు. స్కూళ్లలో ఐరన్ మాత్రలు ప్రతి నెలా 50 శాతం పంపిణీ జరిగిన వెంటనే ఇండెంట్ పెడితే మిగతా 50 శాతం పంపిణీ చేయడానికి ముందే పంపించే ప్రయత్నం చేస్తామన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత బాధితులకు చికిత్స అందించే విషయంలో ఏమాత్రం అలసత్వం జరక్కుండా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత లేకపోయినా గర్భిణిలు రోజుకో ఐరన్ మాత్రను 180 రోజులు తప్పకుండా వాడాలని, రక్తహీనత ఉన్నవారు రోజుకు రెండు మాత్రలు వేసుకోవాలని, హిమోగ్లోబిన్ పరీక్షను ప్రతి నెలా ఎఎన్ ఎం చేస్తారన్నారు.మధ్యస్త, తీవ్ర రక్తహీనత ఉన్నవారికి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు ఇస్తారనీ, అవసరాన్ని బట్టి బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ కూడా చేస్తారని, ఈ కార్యక్రమాలన్నీ అమలయ్యేలా డిఐఓలు, డిపిహెచ్ఎన్ ఓలు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రక్త హీనత లేని 20 నుండి 49 ఏళ్ల మధ్య వయసున్న మహిళలందరూ తప్పని సరిగా వారానికొక ఐరన్ మాత్ర వేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. టెస్ట్, ట్రీట్మెంట్, టాక్(టి3) పై పెద్ద ఎత్తున ప్రచారంచేసి అవగాహన కల్పించాలని డాక్టర్ దేవి తెలిపారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, గిరిజన సంక్షేమ శాఖతో సమన్వయం చేసుకుని దీన్ని నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని. మలేరియా, సికిల్ సెల్ ఎనీమియా, తలసీమియా వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వెంటనే చికిత్స అందించే దిశగా కృషి చేయాలని ఆమె కోరారు. సికిల్‌సెల్ ఎనీమియా నివారణకు ప్రత్యేక మిషన్ ను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సికిల్‌సెల్ ఎనీమియా ఉన్నవారిని గుర్తించి జిల్లా స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసి సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నాఆరు. మలేరియాగా నిర్ధారణైన కేసులకు తప్పనిసరిగా ఎనీమియా పరీక్ష కూడా చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ (మలేరియా) డిడి డాక్టర్ రామనాధరావుతో పాటు ఐసిడియస్, విద్యా, గిరిజన సంక్షేమ శాఖల డీడీలు, జేడీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలి

హైదరాబాద్ ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ పోస్టు ఇవ్వాలని వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు విజ్ఞప్తి చ్జేసారు. ఈ మేరకు శనివారం గాంధీ భవన్ లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమం లో పిసిసి ప్రతినిధుల బృందం ఆయిల్ శీడ్స్కార్పొరేషన్చర్మెన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి వికలాంగుల చర్మెన్ వీరయ్య లను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఎఐఅఅ మానిఫెస్టో హామీ ప్రకారం అప్పటి కాంగ్రెస్స ఛత్తీస్ గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా వికలాంగులకు స్థానిక సంస్థల్లో నామినేటెడ్ అవకాశాలు ఇవ్వాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఛత్తీస్గఢ్ , రాజస్థాన్ ఇటీవల తమిళనాడు రాష్ట్రాల్లో అధికారిక గజెట్, బిల్లు చట్టాల ప్రతులను, ఎఐఅఅ మానిఫెస్టో కాపీని, చట్టంలోని ముఖ్య వివరాలను× ఆమెకు అందించడం జరిగింది. ఇటీవల తమిళనాడులో కూడా ముఖ్యమంత్రి వికలాంగులకు స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్లు ప్రకటన చేసిన వివరాలు కూడా వవ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా అన్ని వివరాలు అందిస్తూ, రాష్ట్రంలో 21 రకాల 20 లక్షల వికలాంగులు దాదాపు 80 లక్షల కుటుంబ సభ్యుల ఓట్ల ప్రభావం ఉంటుందని ఆమెకు వివరించారు. త్వరలో క్యాబినెట్ ఆమోదం, కానీ గజిట్, ఆదేశాలు చట్ట సవరణకి వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘాల నెట్ వర్క్ బివజీఎ వివరించారు. వెంటనే అఓ గారితో చర్చించి అధికారిక ఆదేశాలు ఇచ్చి తెలంగాణలో పంచాయితీ మున్సిపాలిటీ స్థానిక సంస్థల్లో మొత్తం 26000 వికలాంగులకు, ప్రత్యేకంగా మహిళలు 13000 మందికి రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వికలాంగుల వారి కుటుంబాల ఓట్లు దాదాపు 80 లక్షల మద్దతు ఉండాలంటే వెంటనే క్యాబినెట్ ఆమోదం, గవర్నర్ ఆర్డినెన్సు, ఆదేశాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కలిసిన వారిలో వికలాంగుల నెట్ వర్క్ ప్రెసిడెంట్ నల్లగొండ శ్రీనివాసులు గారు తో పాటు రాష్ట్ర వికలాంగుల సంఘం నాయకులూ గుత్తికొండ కిరణ్, మల్లికార్జున్, రమేష్ , జోకుశ్రీనూ, గోదా యశోద, నాగరాజు బృందం వారిలో ఉన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మండలాల్లో

# వికసిత్ భారత్ సంకల్ప సభలు

### - బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు - దగ్గుబాటి పురంధేశ్వరి

**విజయవాడ :** వికసిత్ భారత్ సంకల్ప సభలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల్లో నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి ప్రకటించారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11సం.పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయిలో వివరించేందుకు ఈ సభలు లక్ష్యంగా పురంధేశ్వరి వెల్లడించారు.ఈమేరకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి మాట్లాడుతూ మండలాల్లో సభలకు జిల్లా స్థాయి లో ముందు గా కార్యాచరణ యోజన చేయాలని పార్టీ శ్రేణులు కు వివరించారు.నరేంద్ర మోడీ పరిపాలనలో నే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ అయ్యాయని చెప్పారు.బిజెపి ప్రజా ప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలు ఈసభల్లో ముఖ్య వక్తలు గా హాజరు అవుతారన్నారు.ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ పలు సూచనలు చేశారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామంజనేయ చౌదరి (తపన. ఫౌండేషన్), సన్నపురెడ్డి దయాకర్ రెడ్డి లు జరిగే కార్యక్రమం యోజన వివరించారు

# సంపాదకీయం

## భారత్ రుద్రాస్త్ర, భార్గవాస్త్ర...

భారత సాయుధ దళాలు ఆధునిక యుద్ధ సాంకేతికతలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి. ఇప్పటికే దేశీయంగా అనేక ఆయుధాలు రూపొందించుకోవడంతోపాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. ఇదే సమయంలో విదేశాల నుంచి కూడా అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ఎ౩ఆంబ) రూపొందించిన 'రుద్రాస్త్ర' అనే హైబ్రిడ్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ మానవ రహిత విమానం (యూఏవీ)2025, జూన్ 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించబడింది. దీనిని నిఘా, రక్షణ, గుర్తింపు, కచ్చితమైన దాడుల కోసం రూపొందించారు. ఇది భారత సైన్యానికి బహుముఖ సామర్థ్యాలను అందిస్తుంది. తాజా పరీక్ష భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది.రుద్రాస్త్ర యూఏవీ 50 కిలోమీటర్ల మిషన్ పరిధిలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది, రియల్?టైమ్ వీడియో ఫీడ్‌ను స్థిరంగా అందించడంతోపాటు, సురక్షితంగా లాంచింగ్ పాయింట్‌కు తిరిగి వచ్చింది. లక్ష్యంపై చక్కర్లు కొట్టే సామర్థ్యంతో దీని మొత్తం పరిధి 170 కిలోమీటర్లకు చేరుకుంటుంది. ఇది 1.5 గంటల పాటు నిరంతరాయంగా గగనతలంలో ప్రయాణించగలదు. పరీక్ష సమయంలో, ఈ యూఏవీ యాంటీ?పర్సనల్ వార్‌హెడ్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంపై ప్రయోగించి, భూమికి సమీపంలో ఉన్నప్పుడు పేల్చడంలో విజయవంతమైంది. ఈ పరీక్ష భారత సైన్యం నిర్దేశించిన కఠిన ప్రమాణాలను అందుకుంది, ఈ రుద్రాస్త్ర బహుముఖ సామర్థ్యాలను నిరూపించింది.భారత్ డ్రోన్ యుద్ధ సాంకేతికతలో వేగంగా ముందుకు సాగుతోంది. రుద్రాస్త్రతోపాటు, సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ మరో కీలకమైన ఆయుధం, 'భార్గవాస్త్ర' అనే యాంటీ?డ్రోన్ వ్యవస్థను 2025 మే 13న ఒడిశాలోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ఈ వ్యవస్థ డ్రోన్ సమూహాలను నిష్క్రియం చేయడానికి మైక్రో?రాకెట్లను ఉపయోగిస్తుంది, ఇది ఆధునిక యుద్ధంలో డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడానికి కీలకమైన సాధనంగా నిలుస్తుంది.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రుస్తుం సిరీస్ డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది, ఇవి మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించే సామర్థ్యంతో రూపొందించబడ్డాయి. ఇవి నిఘా, యుద్ధం సామగ్రి సరఫరా కోసం ఉపయోగపడతాయి. అదానీ డిఫెన్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలు కూడా అధునాతన డ్రోన్ తయారీలో పాల్గొంటున్నాయి. ఇవి సరిహద్దు రక్షణ, యుద్ధ వ్యూహాలను మెరుగుపరుస్తున్నాయి.2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో, ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరులోని ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ రూపొందించిన స్కైస్ట్రైకర్ కామికేజ్ (ఆత్మాహుతి) డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా ఉపయోగించింది. ఈ డ్రోన్లు పాకిస్థాన్ రాడార్లు, కాన్వాయ్‌లు, ఇతర కీలక స్థావరాలను నాశనం చేశాయి. ఇది భారత్ డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసింది.రుద్రాస్త్ర యూఏవీ, భార్గవాస్త్ర వంటి స్వదేశీ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాంకేతిక స్వావలంబన దిశగా దూసుకెళ్తున్నాయి. ఈ వ్యవస్థలు ఆధునిక యుద్ధంలో కీలకమైన డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడంతోపాటు, నిఘా, కచ్చితమైన దాడులు, సరిహద్దు రక్షణలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. ఆఖీఆ, ౨ఆంబ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ, భారత సైన్యాన్ని అత్యాధునిక యుద్ధ సామర్థ్యాలతో బలోపేతం చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో స్కైస్ట్రైకర్ డ్రోన్ల వినియోగం భారత్?ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం ఫలితాలను ప్రదర్శించింది.

ఈ విజయాలు భారత్‌ను డ్రోన్ యుద్ధ సాంకేతికతలో ప్రపంచ నాయకుడిగా నిలపడానికి దోహదపడతాయి. అయితే, ఈ సాంకేతికతలను మరింత సమర్థవంతంగా, స్థిరమైన ఉత్పత్తి, శిక్షణతో అమలు చేయడం భవిష్యత్తులో కీలకం.
రుద్రాస్త్ర, భార్గవాస్త్ర, స్కైస్ట్రైకర్ వంటి డ్రోన్ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత, అంతర్జాతీయ సహకార సమ్మేళనాన్ని సూచిస్తున్నాయి. ఈ పురోగతులు భారత సాయుధ దళాలను ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తూ, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి.

# భారత చరిత్రకు శాస్త్రీయ స్వరూపం

## ప్రసాదించిన మేధావి...కె.ఎ. నీలకంఠ శాస్త్రి

– భారత చరిత్రకు శాస్త్రీయ దిశనిచ్చిన పాండిత్యపు ప్రతిభ
– జూన్ 15...నీలకంఠ శాస్త్రి వర్ధంతి

కె.ఎ. నీలకంఠ శాస్త్రి, పూర్తి పేరు కేత్తూరు అక్కన్న నీలకంఠ శాస్త్రి. భారతీయ చరిత్ర పరిశోధనలో అత్యంత గౌరవనీయమైన పేరు. 1892 మే 12న తమిళనాడులోని కులీత్తలై పట్టణంలో జన్మించిన ఆయన, సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో బాల్యానికే సంస్కృతం, తమిళం, ఇంగ్లీషు వంటి భాషలపై అవగాహనను అలవర్చు కున్నారు. మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో విద్యాభ్యాసం చేసి, చరిత్ర విజ్ఞానంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించారు.

నీలకంఠ శాస్త్రి జీవితం మొత్తం చరిత్రకు అంకితమైనది. 1913లో మద్రాసు హిందూ కాలేజీలో ఉపన్యాసకుడిగా తన బోధనా ప్రయాణం ప్రారంభించి, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం, అన్నామలై విశ్వవిద్యాలయం, తిరుచ్చి హిందూ కళాశాల, మైసూరు విశ్వవిద్యాలయం వంటి విశిష్ట విద్యాసంస్థల్లో చరిత్ర బోధనకు సమర్పితుడిగా పనిచేశారు. ఆయన విద్యార్థులకు చరిత్ర పట్ల గాఢమైన ఆసక్తిని, శాస్త్రీయ దృక్పథాన్ని నూరిపోశారు. ఆయన బోధన శైలి లోతైన విజ్ఞానాన్ని సరళంగా వ్యక్తీకరించే విశిష్టతను కలిగినది.

నీలకంఠ శాస్త్రి రచనల ప్రధాన లక్ష్యం భారత చరిత్రను పాశ్చాత్యుల ఆధిపత్య భావనల నుండి విముక్తం చేసి, స్వదేశీ సాంస్కృతిక, ధార్మిక, రాజకీయ సందర్భాలను ఆధారంగా చేసుకొని ఆవిష్కరించడం. ఆయన రాసిన "A History of South India: From Prehistoric Times to the Fall of Vijayanagar" అనే గ్రంథం దక్షిణ భారత చరిత్రపై సమగ్ర, శాస్త్రీయ అవగాహనను అందించడంలో చారిత్రక మైలురాయిగా నిలిచింది. చోళ, చాళుక్య, పల్లవ, విజయనగర సామ్రాజ్యాల పాలన, సాంస్కృతిక ప్రభావం, విదేశీ సంబంధాలు, సామాజిక అభివృద్ధి వంటి అంశాలను ఆధారాలతో సహా విశ్లేషించిన తీరు అభినందనీయమైనది.
The Colas, Studies in Chola History and Administration The Pandyan KingdomAge of the Nandas and MauryasSources of Indian HistoryForeign Notices of South India An Advanced History of Indiaవంటి ఆయన ఇతర గ్రంథాలూ భారతీయ చరిత్రకారులకు మార్గదర్శిగా నిలిచాయి. చరిత్రను సంఘటనల శ్రేణిగా కాకుండా, ఆర్థిక, సాంస్కృతిక, సాహిత్య, ధార్మిక విభిన్న కోణాలనుండి సమగ్రంగా విశ్లేషించటంలో ఆయన చూపిన విశ్లేషణాత్మకత ఆయన రచనల ప్రత్యేకత.

దక్షిణ భారత చరిత్రను ఖచ్చితంగా, ఆధారపూర్వకంగా పునర్నిర్మించడంలో ఆయన పురాణాలు, శిలాశాసనాలు, శాసనాలు, సాహిత్య ఆధారాలను సమర్థంగా ఉపయోగించారు. నీలకంఠ శాస్త్రి రచనలు చరిత్రకు ప్రామాణిక ఆధారాలైన శాసనాలు, శిలాశాసనాలు, సాహిత్య రచనలు, పురావస్తు ఆధారాలను పటిష్టంగా ఉపయోగించుకుని రూపొందించబడ్డాయి. ఆయన రచనలు విద్యావేత్తలకే కాక సామాన్య పాఠకులకు కూడా అర్థమయ్యే విధంగా రచించబడ్డాయి. ఆయన పరిశోధన దృష్టికోణం లోతుగా ఉండి, ప్రాచీన భారత రాజ్యాల పాలనా విధానాలపైనా, సామాజిక వ్యవస్థలపైనా స్పష్టమైన అవగాహన నిచ్చింది. చోళుల నౌకాదళ వ్యూహాలు, విదేశీ సంబంధాలు, కర్ణాటక ప్రాంతాలపై విజయనగరుల ప్రభావం వంటి అంశాలు ఆయన రచనలలో విశ్లేషణాత్మకంగా ప్రతిఫలించాయి.

నీలకంఠ శాస్త్రి రచనల శైలీ ఎంతో పరిశీలనాత్మకమైనది. అతిశయోక్తుల నుండి దూరంగా ఉండే ఆయన రాస్తున్నప్పుడు నిష్పక్షపాతతకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. భాషలో సరళత, సమాచారంలో ప్రామాణికత, విశ్లేషణలో లోతు ఆయన రచనల ప్రధాన లక్షణాలు. భారత చరిత్రను ప్రపంచానికి శాస్త్రీయంగా పరిచయం చేయడంలో ఆయన పాత్ర అపారమైనది. నీలకంఠ శాస్త్రి రచనా శైలిలో స్పష్టత, విపులత, శాస్త్రీయ విశ్లేషణ ఉండటం ఆయన ప్రత్యేకత. చరిత్రను ఆయా సమాజాల మానవీయ ప్రవృత్తుల ప్రతిబింబంగా చూస్తూ, శిలాశాసనాల నుంచి సాహిత్య సమితుల వరకు విస్తృతంగా ఆధారాలను సమీకరించారు. ఈ దృష్టితోనే ఆయనను దక్షిణ భారత చరిత్ర పరిశోధనకు "పితామహుడు"గా అభివర్ణించటం సముచితమే.

కొంతమంది విమర్శకులు ఆయన రచనలలో పాలకుల పట్ల గౌరవ దృక్పథం ఎక్కువగా ఉందని, సంస్కృతీ పరమైన విలువలకు అధిక ప్రాధాన్యం ఉన్నదని అభిప్రాయపడినా, ఆయన ఆధారసమృద్ధి, శాస్త్రీయపరత, చారిత్రక దృష్టి అనేక పండితుల ప్రశంసలను పొందాయి. ఆయన రచనలు నేటికీ పరిశోధకులకు, విద్యార్థులకు, చరిత్ర అభిమానులకు ఆధార గ్రంథాలుగా నిలుస్తున్నాయి.

1957లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ అవార్డును ప్రదానం చేయడం, ఆయన ప్రతిభకు ప్రభుత్వ స్థాయిలో గౌరవాన్నిచ్చిన సంఘటన. ఆయన మద్రాసు విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్, వివిధ దేశీయ, అంతర్జాతీయ చరిత్ర సదస్సుల్లో ప్రాతినిధ్యం వహించడం, చరిత్ర శాఖలలో సలహాదారుగా పనిచేయడం ఆయన ప్రాభవాన్ని సూచించే ఉదాహరణలు.

1975 జూన్ 15న ఆయన పరమపదించారు. అయితే ఆయన రచనలు భారత చరిత్రారచనలో శాశ్వత దీపశిఖలుగా మిగిలిపోయాయి. చరిత్రను శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలంటే, నీలకంఠ శాస్త్రి రచనలు మార్గదర్శకంగా ఉపయోగపడతాయి. భారతీయ చరిత్రకు శాస్త్రీయ రూపమిచ్చిన మహానుభావుడిగా, దక్షిణ భారత చరిత్రను జాతీయ చరిత్రాంశంగా నిలబెట్టిన మేధావిగా ఆయన స్మరణీయుడిగా నిలిచిపోయారు.

చరిత్ర అంటే కేవలం గడచిన యుగాల కథలు మాత్రమే కాదు – అది భవిష్యత్ నిర్మాణానికి ఉపాధి, విజ్ఞానం, మార్గదర్శనం. నీలకంఠ శాస్త్రి జీవితం, రచనలు ఈ వాక్యానికి నిదర్శనంగా నిలిచాయి. ఆయనను చరిత్రాపరంగా స్మరించుకోవడం అంటే, శాస్త్రీయతకు, పరిశోధనకు, సాంస్కృతిక చైతన్యానికి గౌరవం చెల్లించడమే.

# పశ్చిమాసియా మరోసారి భగ్గుమంటోంది

ఆగర్భ శత్రువులైన ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న పోరుతో పశ్చిమాసియా మరోసారి భగ్గుమంటోంది. ఇటీవల ఇరాన్‌తో అమెరికా జరిపిన అణుచర్చలు విఫలం కావడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఇజ్రాయెల్ అమెరికా దన్నుతో దాడులు మొదలు పెట్టింది. గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ లోని అణుకేంద్రాలతోపాటు సైనిక స్థావరాలను లక్షంగా చేసుకుని క్షిపణులు కురిపిస్తోంది. అతిపెద్ద నతాంజ్ అణుశుద్ధి కేంద్రం తీవ్రంగా దెబ్బతింది. ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ సలామీ, ఆర్మీ చీఫ్ మహమ్మద్‌బాఘెరీ, ఖాత్ అల్ అన్‌బియా హెడ్‌క్వార్టర్స్ చీఫ్ అలి రషీద్, ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు అలాషంఖాని సహా ఆరుగురు అణుశాస్త్రవేత్తలు, పలువురు కీలక వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో అత్యయిక స్థితిని ప్రకటించగా, ఇజ్రాయెల్ దేశమంతా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.

ఇరాన్ కూడా కొన్నిగంటల్లోనే ఇజ్రాయెల్‌పై వందకు పైగా డ్రోన్లతో దాడి చేసింది. వాటిని కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ అణుకార్యక్రమానికి గుండెకాయ వంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించగా, ఈ దాడులకు ప్రతీకార చర్య తీవ్రంగా ఉంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరించారు. ఎప్పుడూ లేని విధంగా నివాస ప్రాంతాలపై దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్ తమ దుష్టబుద్ధిని చాటుకుందని ఆగ్రహించారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని, ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. పరిస్థితి చేయిదాటక ముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు. తాను చెప్పినట్టు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చామన్నారు.

ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని తెలిపారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసని, తరువాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. అంటే ఒక విధంగా ఇజ్రాయెల్ దాడికి అమెరికా పూర్తిగా సమర్థిస్తున్నట్టే. ఇజ్రాయెల్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. ఇవి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, భద్రతను బలహీనపరుస్తాయని ఆగ్రహించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించిందని తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయెల్ ఇరాన్ దేశాలకు చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్ ఈ దాడులకు తీవ్రంగా స్పందించింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా, దౌత్యమార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ సూచించింది.

ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు సాయం చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పశ్చిమాసియా మళ్లీ ఉద్రిక్తంగా మారడంతో ఈ రెండు దేశాల్లో నివసిస్తున్న భారత పౌరులను ఉద్దేశించి అక్కడి మన ఎంబసీలు అడ్వైజరీలు జారీ చేశాయి. ఎవరూ అనవసర ప్రయాణాలు చేయొద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాయి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించాలని, ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి తాజా సమాచాతెలుసుకోవాలని పేర్కొన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించాయి. ఇరాన్ గత కొన్నేళ్లుగా భారీ ఎత్తున యురేనియం నిల్వలు చేస్తున్నట్టు బయటపడింది. 2003 వరకు ఇరాన్ రహస్య అణ్వాయుధాలను అభివృద్ధి చేసిందని పాశ్చాత్య దేశాలు నిరూపిస్తున్నాయి.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తోందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఎఇఎ) బోర్డు గుర్తించింది. ఈ విధమైన ప్రకటన ఐఎఇఐ చేయడం గత ఇరవై ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ మేరకు ఫ్రాన్స్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బ్రిటన్, జర్మనీ, అమెరికా దేశాలతోపాటు ఐఎఇఏ బోర్డు గవర్నర్లు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టింది. ఈ పరిస్థితి భారత్‌లో స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. శుక్రవారం భారీ నష్టాలతో ప్రారంభమైన సూచీలు అలాగే కొనసాగుతున్నాయి.ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 12 శాతం పెరిగాయి.

వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ 12.6 శాతం పెరిగి 76.61 డాలర్లకు చేరుకోగా, బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ 12.2 శాతం పెరిగి 77.77 డాలర్లకు చేరింది. చమురు ధరలు పెరగడమే కాకుండా చమురు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడవచ్చనే ఆందోళనలు పెరిగాయి. దీంతో చమురు రంగ షేర్లు ఒత్తిడికి లోనవుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 6.1 శాతం తగ్గి రూ. 299.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు 3.9 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 5.3 శాతం నష్టపోయాయి. ఒమన్ ఇరాన్ సముద్ర మార్గంలో హర్మోజ్ జలసంధి ద్వారా సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1 కోట్ల (21 మిలియన్ ) బ్యారెళ్ల చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ

# ఇంటింటికి తొలి అడుగు.. విజయవంతం చేయాలి

**విజయవాడ :** నెల 23 నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ 'తొలి అడుగు' విజయయాత్ర జరపాలని టీడీపీ నేతలకు ఎమ్మెల్యే లకు, ఎంపీలకు సూచించారు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. పార్టీ సంస్థాగత కమిటీలు త్వరగా పూర్తి చేయాలని..పార్టీ కోసం పని చేసేవారికి వాటిలో చోటు కల్పించాలని ఆయన నాయకులను ఆదేశించారు. తల్లికి వందనం నిధులు విడుదలతో సర్వత్రా సంతృప్తివ్యక్తం అవుతోందని,వచ్చే వారమే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామనీ ఆయన తెలిపారు. ఒకే నెలలో రెండు సూపర్ – 6 పథకాలు అమలు చేసి చూపిస్తున్నామని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి కార్యకర్తలతో టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సమావేశంలో చంద్రబాబు పార్టీ నేతలకు సూచించిన అంశాలు ఇవే :

1) 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఈ నెల 23 నుంచి నెల రోజుల పాటు కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు వివరించాలి.
2) ఈ కార్యక్రమంలో లీడర్ నుంచి కేడర్ వరకూ ప్రతి ఒక్కరూ విజయయాత్రలో పాల్గొనాలి. ప్రచారం చేసే విషయంలో పోటీ పడాలి.
3) మొదటి ఏడాది ఏం చేశామో చెప్పడంతోపాటు దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి. ఏడాదిలో టీడీపీ సాధించిన విజయాలు తట్టుకోలేకనే ప్రత్యర్థులు మహిళలను అవమానించడంతో పాటు దాడులకు దిగుతున్నారు.
4) మహానాడు విజయవంతమైందని సేద తీరొద్దు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలి. పార్టీ కోసం కష్టపడేవారికి అవకాశం కల్పించాలి. అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని కమిటీల్లో స్థానం కల్పించాలి.
5) కుటుంబ సాధికార సారథిలో ఉంటేనే ఎవరికైనా పదవులు వస్తాయి. కార్యకర్తలు ఎప్పుడూ డైనమిక్‌గా ఉండాలి.
6) జులై నుంచి కార్యకర్తలు, నేతలకు నాయకత్వ శిక్షణా శిభిరాలు నిర్వహిస్తాం. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దుతాం. అధికారంలో లేనప్పుడు కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ఎమ్మెల్యేలు కూడా ప్రతి రోజూ పార్టీ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి. ప్రజలతో నిత్యం కలుపుగోలు తనంతో మెలగాలి.
7) రాష్ట్రంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని 5 లక్షల మందితో నిర్వహిస్తున్నాం.
8) అదే రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 2.21 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడు రోజులు పాల్గొంటే సర్టిఫికేట్ ఇస్తాం. యోగా జీవితంలో భాగం కావాలి. హెల్తీ, వెల్దీ, హ్యాపీ సమాజంగా మారడానికే దీనికి శ్రీకారం చుట్టాం. ఇది మనందరి కార్యక్రమం. ఏపీని ప్రపంచ పటంలో పెట్టేందుకు చేపట్టిన ఉద్యమం.
9) శనివారం లక్ష చోట్ల యోగా డే సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటూ, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే యోగా లాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాం.
10) ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం పథకం అమలు చేశాం. చెప్పిన మాట ప్రకారం ఎంతమంది ఉన్నా పథకం వర్తింపజేస్తామని చెప్పి ఇచ్చాం. ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో నిర్వహించాల్సిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అహ్మదాబాద్‌లో విమానం కూలడంతో రద్దు చేశాం. కార్యకర్తలు, నాయకులు ఎన్నికల ముందు సూపర్–6, మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ గురించి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వాటిని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపిస్తోంది.
11) ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ముఖ్య పథకాలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తున్నాం. విచ్చలవిడి అప్పులతో గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10 వేల కోట్లు తల్లికి వందనం పథకాలు విడుదల చేశాం. తల్లుల అకౌంట్లో రూ.13 వేలు, పాఠశాలల అభివృద్ధికి రూ.2 వేలు కేటాయిస్తున్నాం. పాఠశాలలు తెరిచేలోపే పథకం అమలు చేస్తామని చెప్పి చేశాం.
12) ఒక బిడ్డ ఉన్న తల్లులు 18,55,760 మంది, ఇద్దరు బిడ్డలు ఉన్న తల్లులు 14,55,322 మంది, ముగ్గురు బిడ్డలు ఉన్న తల్లులు 2,10,684 మంది, నలుగురు బిడ్డలు ఉన్న తల్లుల 20,053 మంది ఉన్నారు. గత ప్రభుత్వం 42 లక్షల మందికే పథకాన్ని అమలు చేసింది. ఆ ప్రభుత్వం కంటే మన ప్రభుత్వం 25 లక్షల మందికి అదనంగా ఇస్తోంది. వారు చేసిన ఖర్చు రూ.5,540 కోట్లు, మన ప్రభుత్వం చేసే ఖర్చు రూ.8,747 కోట్లు. వాళ్ల కంటే ఏడాదికి రూ.3,205 కోట్లు అదనంగా ఖర్చు చేస్తున్నాం.తల్లికి వందనం పథకం నిధుల విడుదలపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని వేల కోట్లు ఒక పథకానికిక ఒకేసారి విడుదల చేయడం ఒక చరిత్ర. నలుగురు పిల్లులు ఉంటే రూ.13 వేల చొప్పున రూ.52 వేలు వారి అకౌంట్లోకి వెళ్తున్నాయి. అయినా బుద్ధి, జ్ఞానం లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. నిబంధనలు కూడా మార్చకుండా మెరుగ్గా ఇస్తున్నాం.

13) ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మనం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
14) ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఇస్తున్నాం. అన్నాక్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు సరఫరా చేశాం. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఈనెల 20వ తేదీన పథకాన్ని ప్రారంభిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

# నా తండ్రికి ప్రయాణంలోనే ప్రమాదం

## రామ్మోహన నాయుడు ఆవేదన

**న్యూఢిల్లీ :** "నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు. శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

### వైరల్ అవుతున్న పైలెట్ మాటలు

అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటనలో మరో మృతదేహం లభ్యమైంది. ప్రమాదానికి గల కారణాలను అన్వేషించేందుకు శనివారం ఉదయం శిథిలాలను తొలగిస్తుండగా విమానం తోక భాగంలో ఈ మృతదేహాన్ని గుర్తించారు. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయానికి సమీపంలోని వైద్యులు, నర్సింగ్ సిబ్బంది నివాస సముదాయంపై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానం చాలా వరకు మంటల్లో కాలిపోగా, తోక భాగం మాత్రం ఒక భవనంపై ఇరుక్కుపోయింది. తోక భాగాన్ని తొలగిస్తుండగా లభ్యమైన మృతదేహం విమాన సిబ్బందిలోని ఎయిర్‌హోస్టెస్‌దిగా అధికారులు ధృవీకరించారు.

ప్రమాదానికి ముందు విమానం సీనియర్ పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్ చివరి ఐదు సెకన్ల ఆడియో సందేశం ఒకటి వెలుగులోకి వచ్చింది. అందులో ఆయన "మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్" (అపాయం.. అపాయం.. అపాయం.. శక్తి లేదు.. ఒత్తిడి లేదు.. కిందకు పడిపోతున్నాం) అని అత్యంత ఆందోళనకరంగా చెప్పినట్లు రికార్డయింది. ఈ సందేశం అందిన వెంటనే విమానం కూలిపోయినట్లు తెలుస్తోంది. రామ్మోహననాయుడను తొలగించండి అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు. పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు.

37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు. విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

# అప్పన్న సేవలో ప్రముఖులు

**సింహాచలం** శనివారం విశాఖనగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఎంఎల్ సి మంతెన సూర్య నారాయణ రాజు,ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ మారీ టైన్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య స్వామివారిని దర్శించు కున్నారు వీరికి ప్రోటోకాల్ సహాయకార్య నిర్వహణాధి కారి నక్కన ఆనందకుమార్ ఆలయ ధ్వజస్తంభం వద్ద స్వాగతం పలికి నాదస్వర వేద మంత్రాలతో ఆలయం లోనికి తీసుకువెళ్లే ముందుగా కప్పస్తంభము ఆలింగనము తదుపరి బేడా మండపము ప్రదక్షణ తదుపరి స్వామివారి దర్శనము అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వ చనము అనంతరము ప్రోటో కాల్ సహాయ కార్యనిర్వహణ అధికారి స్వామివారి పటము ప్రసాదాలను బహూకరించారు

# యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ థీమ్

## - రికార్డు కోసం యత్నాలు

**విశాఖపట్టణం :** ఈసారి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సాగర తీరంలో గ్రాండ్‌లో సెలబ్రేట్ చేసుకునేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.

యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ థీమ్‌తో నిర్వహించే యోగా కోసం ఏర్పాట్లలో అధికారులు తలమునకలై ఉన్నారు. ఇప్పటివరకు యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం 100 రోజుల్లో 700 కార్యక్రమాలు నిర్వహించింది. మెయిన్ కార్యక్రమం మాత్రం 21న వైజాగ్‌లో నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 21న నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ యోగా డేలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రానున్నారు. దీనితో పాటు దేశవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల?లో కార్యక్రమాలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది కేంద్రం. ఇప్పటివరకు 65 వేల కార్యక్రమాలకు రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి.

శుక్రవారం ఒక్క రోజులోనే 10 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈసారి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని యోచిస్తున్నారు. ఈసారి థీమ్ 'యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ 'గా ఉంటుంది. జూన్ 21న ఈసారి ప్రధాన కార్యక్రమం విశాఖపట్నంలో జరగనుంది. ఇందులో ప్రధానమంత్రి పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దీనికి సంబంధించిన పెద్ద ప్రణాళిక రూపొందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా? వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలు. ఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# లైడిక్టేటర్ టెస్ట్ చేయించుకుందాం రండి

**హైదరాబాద్ :** ఫార్ములా ఈ రేసు కేసులో తనకు నోటీసులు ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. ఈ చిల్లర చేష్టలు, పనికిరాని డ్రామాలతో ప్రతినిత్యం తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న మమ్మల్ని అడ్డుకోలేరని ఈ దద్దమ్మ సీఎం, ఈ వైఫల్యాల కాంగ్రెస్ సర్కారు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడన్నారు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని ప్రకటించారు. పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్ లో ఉందిఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి గారి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్మూ, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా అని ప్రశ్నించారు. లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డి అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి కే టీ ఆర్ కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనమని హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కే టీ ఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారన్నారు. మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధించే తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు.

# ట్రెండింగ్‌లో కేసీఆర్ జగన్ కం బ్యాక్

**హైదరాబాద్ :** అధికారం కోసం రాజకీయ పార్టీలు ఏమైనా చేస్తాయి. ఎలాంటి పనులకైనా పాల్పడుతుంటాయి. ఎందుకంటే అధికారం అనేది మత్తు లాంటిది. అధికారమనేది మంత్రదండం లాంటిది. దానివల్ల వెనకేసుకోవచ్చు.. దాచుకోవచ్చు.. గిట్టని వాళ్లను పాదాల కింద తొక్కవచ్చు. అందువల్లే రాజకీయ నాయకులు అధికారం కోసం అర్రులు చాస్తూ ఉంటారు. వెనకటి కాలంలో అధికారం కోసం రాజకీయ నాయకులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించేవారు. కార్యకర్తలతో మంతనాలు జరిపేవారు. పై స్థాయి నాయకులతో భేటీలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు రాజకీయాల ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది కదా. రాజకీయాలు చేసే తీరు పూర్తిగా వేరే తీరు సంతరించుకుంది కదా. అందువల్లే రాజకీయ నాయకులు తమ సిద్ధాంతాలను మార్చేసుకున్నారు. తమ వ్యూహాలకు వేరే విధంగా పదును పెట్టుకున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత రాజకీయ నాయకులు మరింతగా మారిపోయారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రజలతో సంబంధాలు నెరిపే కంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ జాబితాలో ఈ నాయకుడు ఆ నాయకుడు అని తేడా లేదు.. అందరూ అలానే ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకురారు. కేవలం వారి సొంత ప్రయోజనాలు మాత్రమే నాయకులకు గుర్తుకు వస్తుంటాయి. అధికారం దూరమైతే వారికి ప్రజలు గుర్తుకు వస్తుంటారు. ముందుగానే చెప్పినట్టు ఈ కాలంలో సామాజిక మాధ్యమాల వినియోగం పెరిగిపోయింది.. సోషల్ మీడియా లేకుంటే రాజకీయ నాయకులకు నిమిషం కూడా గడవలేని పరిస్థితి నెలకొంది. అందువల్లే వారు సోషల్ మీడియాలో తమ కిరాయి సైన్యంతో రకరకాల ప్రచారాలు చేయిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి ఏదో జరిగిపోతుందని.. ప్రజలు మొత్తం తీవ్రమైన దుఃఖంలో ఉన్నారని.. విపరీతమైన కష్టంలో ఉన్నారని.. ఈ సమయంలో తమ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆ రాజకీయ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పెడ బొబ్బలు పెడుతున్నారు. అంతేకాదు తమ సోషల్ మీడియా సైన్యంతో రకరకాల వీడియోలు రూపొందించి పోస్ట్ చేస్తున్నారు.. వాస్తవానికి ప్రజలు తిరస్కరిస్తేనే కదా అధికారాన్ని కోల్పోయింది.. ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది.. మరి ఆ మాత్రం సోయి ఆ రాజకీయ పార్టీల నాయకులకు ఎందుకు లేకుండా పోయింది.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారు.. ఏ విధంగా హింసించారు అనేది ఆ నాయకులకు గుర్తుకు రాదా.. పోనీ గుర్తుకు ఉండదా.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక వీడియోను కొంతమంది తెగ సర్కులేట్ చేస్తున్నారు. ఆ వీడియోలో రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు కెసిఆర్, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. గతంలో వీరిద్దరూ ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పుడు.. భాయీ భాయీ అన్నట్టుగా తిరిగేవారు. అంతేకాదు ఒకరికి ఒకరు సహాయం కూడా చేసుకున్నారు. ఈ క్రమంలో వారిద్దరూ మళ్లీ అధికారంలోకి రావాలని.. వారిద్దరి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయని కొంతమంది గతంలో ఉన్న దృశ్యాలను వీడియోలుగా రూపొందించి సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారు. అంతేకాదు వీరిద్దరూ తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

వాస్తవానికి ఈ మాటలు అంటున్నది ప్రజలు కాదు.. సామాన్యులు అంతకన్నా కాదు. కేవలం ఈ పార్టీల పెయిడ్ సోషల్ మీడియా గ్రూపులు..ముందుగానే చెప్పినట్టు ప్రజలతో సంబంధాలను పెంచుకోవడానికి నేటి కాలంలో రాజకీయ నాయకులు ఇష్టం చూపించడం లేదు. ఆసక్తిని ప్రదర్శించడం లేదు. కోటలాటి గృహాలలో ఉండుకుంటూ? ఇనుప కాంచన నిర్మించుకుంటూ అందులో నివసిస్తున్నారు. అలాంటి వారికి అధికారాన్ని తిరిగి తెప్పించడానికి కొంతమంది సోషల్ మీడియాలో గంగ వెర్రులు ఎత్తుతున్నారు. లేనిపోని ప్రచారం చేసి ఏదో జరిగిపోతుంది అనే భ్రమ కల్పిస్తున్నారు.

# ఏపీ పాలిసెట్ కౌన్సెలింగ్ 2025 షెడ్యూలు విడుదల

**మైదుకూరు** ఆంధ్రప్రదేశ్‌లోని పాలిటెక్నిక్ కళాశాలల్లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూలును ఏపీ సాంకేతిక విద్యాశాఖ వెల్లడించిందని మైదుకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు .ప్రకటించిన షెడ్యూలు ప్రకారం జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ప్రక్రియ ప్రారంభంకానుంది. కౌన్సిలింగ్ కు సంబంధించిన ప్రాసెసింగ్ ఫీజును ఆన్లైన్ విధానంలో చెల్లించడానికి జూన్ 20 వ తేదీ నుండి జూన్ 27 వ తేదీ వరకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ఫీజు ఎస్సీ/ఎస్టీ వారికి రు.700/-, ఓసీ/బీసీ వారికి రు.250/- గా నిర్ణయించబడింది. పాలిసెట్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జూన్ 21 నుంచి జూన్ 28 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు.

కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఫీజు చెల్లించిన రశీదు, పాలిసెట్ హాల్ టిక్కెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి ఉత్తీర్ణత ధృవపత్రం, బదిలీ ధ్రువపత్రం (టి.సి), 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, అర్హులైన వారికి ఈడబ్ల్యుఎస్ ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ప్రత్యేక క్యాటగిరీ పత్రాలను సమర్పించాలి. ఆ తర్వాత జూన్ 25 నుంచి జూన్ 30 వరకు కోర్సులు, కళాశాలల ఎంపికకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించారు. వెబ్ఆప్షన్లను మార్చుకునేందుకు గడువును జూలై 1 గా నిర్ణయించారు.

ఇక జూలై 3న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ లేదా ఆన్‌లైన్ విధానం ద్వారా రిపోర్టు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వ పాలిటెక్నిక్, మైదుకూరు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. సుబ్బారావు గారు తెలియజేశారు. తదుపరి వివరాల కొరకు పి. చంద్రశేఖర్-9885619364, డాక్టర్ జి.హెన్రీ థామస్ -8985257287 లను సంప్రదించండి.

# ఎమ్మెల్యే పై స్థానికుల దాడి..

**హైదరాబాద్ :** భారీ వర్షాలు కురుస్తున్నాయని నాలా పరిశీలించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేకు చేదు అనుభవం ఎదురైంది. నాలా వద్దకు వెళ్లిన ఎంఐఎం ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు తిరగబడ్డారు. నాలా సమస్యను పరిష్కరించాలని ముందు కోరిన స్థానికులు, ఆపై నిలదీసి దాడికి పాల్పడ్డారు. యాకుత్‌పుర పరిధిలో నాలా సమస్యను పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదని యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. వానాకాలం వచ్చినా కూడా నాలా పనులు చేయలేదని ప్రశ్నించారు.ప్రజలు ఇబ్బంది పడుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను స్థానికులు నిలదీశారు. ఆయన అనుచరులు స్థానికులను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో వారి మధ్య వాగ్వాదం గొడవకు దారితీసింది. ఎమ్మెల్యే, ఆయన అనుచరులపై స్థానికులు దాడి చేశారు. తమ సమస్య పరిష్కరించాలని కోరితే పట్టించుకోకుండా తమనే దబాయించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్‌ను ఓ వ్యక్తి తోయడంతో అది గొడవకు దారి తీసి, ఎమ్మెల్యే వర్గం వర్సెస్ ప్రజలుగా పరస్పరం దాడి చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది.

# 16న ఇంటర్ రిజల్ట్స్

**హైదరాబాద్ :** లంగాణలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 29వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సారి ఏకంగా 4.2 లక్షల మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడంతో ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంటర్ పరీక్షల్లో తప్పిన కొందరు విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరైతే.. మరికొందరేమో మార్కులను పెంచుకునేందుకు ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలు రాశారు. దీంతో ఇంటర్ సప్లిమెంటరీలో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటికే ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ కూడా ముగిసింది. ఇక ఫలితాలు కూడా త్వరలోనే వెల్లడికానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలకు సంబంధించి ప్రకటన జారీ చేసింది. ఇంటర్ బోర్డు తాజా ప్రకటన మేరకు జూన్ 16న సప్లిమెంటరీ ఫలితాలు విడుదల కానున్నాయి. సోమవారం (జూన్ 16) మధ్యాహ్నం ఫలితాలను విడుదల చేయాలని నిర్ణయించినట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వెల్లడైన తర్వాత అధికారిక వెబ్‌సైట్‌తో పాటు టీవీ9 తెలుగు వెబ్‌సైట్‌లోనూ చెక్ చేసుకోవచ్చు.కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22 నుంచి మే 29 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 4.2లక్షల విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా వీరికోసం రాష్ట్రవ్యాప్తంగా 892 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫస్టియర్ విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు నిర్వహించారు. మే 29 నుంచి మొదటి విడత మూల్యాంకనం, మే 31 నుంచి రెండో విడత మూల్యాంకనం.. చేపట్టారు. జోసా కౌన్సెలింగ్, ఈఏపీసెట్, నీట్ వంటి ప్రవేశాలకు ఇంటర్ మార్కులు కీలకం కానుండటంతో విద్యార్థులు ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.ఫలితాలు చూసిన తర్వాత మార్క్‌షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం మర్చిపోవద్దు. ఒరిజినల్ మార్క్ షీట్ వచ్చే వరకు ఇదే మీకు అన్నింటికీ యూజ్ అవుతుంది. డిగ్రీలో చేరాలన్నా, లేదా ఏదైనా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలన్నా ఇదే ముఖ్యం. అందుకే మార్క్ షీట్‌ను డౌన్‌లోడ్ చేసి పెట్టుకొని ఒకట్రెండు ప్రింట్‌లు కూడా తీసి పెట్టుకోండి. గత ఏప్రిల్‌లో రెగ్యులర్‌గా ఇంటర్ ఫలితాలను అధికారులు విడుదల చేశారు. అందులో ఉత్తీర్ణత సాధించలేకపోయిన వాళ్లకు మళ్లీ ఫీజు తీసుకొని మే 22 నుంచి 30 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం ఐదున్నర వరకు రెండు షిఫ్టుల్లో చేపట్టారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి షిఫ్టులో, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఈ పరీక్షలు చేపట్టారు.సప్లిమెంటరీలో కూడా ఉత్తీర్ణత సాధించలేకపోతే ఏం చేయాలి? సప్లిమెంటరీ ఫలితాల్లో కూడా ఉత్తీర్ణత సాధించలేని వాళ్లు మరో ఏడాది ఎదురు చూడక తప్పదు.

బాగా రాశాం అనే నమ్మకం ఉన్న వాళ్లు ఫీజు చెల్లించి రీవాల్యుయేషన్‌కు లేదా రీ కౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. రీవాల్యుయేషన్‌కు ఆరు వందల రూపాయలు, రీ కౌటింగ్‌కు వందల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 20 నుంచి జూన్ 25వరకు ఇలా దరఖాస్తు చేసుకోవచ్చు. బిబఎతివ.ఇ:ణణ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేయవచ్చు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త వేదకను ఏర్పాటు చేసింది. టీఎస్ ఎడ్యుకేషన్ హబ్ పేరుతో కొత్త డిజిటల్ ప్లాట్‌ఫామ్ తీసుకొచ్చింది. ఇక్కడ రిజల్ట్స్, సిలబస్, మోడల్ పేపర్లు ఇలా చాలా అంశాలు అప్‌లోడ్ చేస్తున్నారు. అంటే ఓ విధంగా ఆన్‌లైన్ లెర్నింగ్‌కు ఎంతగానో ఉపయోగపడనుంది. దీన్ని రేపటి నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారు.

# రాజస్థాన్‌లో 498 ఏ టీకేఫ్

**జైపూర్ :** భార్య తనపై పెట్టిన కేసులకు నిరసనగా అత్తారింటి ముందు టీకొట్టు పెట్టి చేతులకు బేడీలు వేసుకొని ఓ భర్త టీ అమ్ముతున్న ఘటన రాజస్థాన్‌లోని అంటా జిల్లాలో వెలుగు చూసింది. వివరాళ్లోకి వెళితే.. రాజస్థాన్‌కు చెందిన కృష్ణ కుమార్ ధాకడ్ అనే వ్యక్తికి మీనాక్షి మాలవ్ అనే యువతితో 2018లో వివాహం జరిగింది. పెళ్లైన కొన్ని రోజులకు ఈ దంపతులు తేనెటీగల పెంపకం వ్యాపారాన్ని స్టార్ట్ చేశారు. ఈ వ్యాపారంతో వీరు చుట్టుపక్కన ఉన్న మహిళలకు కూడా ఉపాధి కల్పించారు. దీంతో వీరికి మంచి గుర్తింపు వచ్చింది. అయితే కొన్ని రోజుల తర్వాత తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారి పుట్టింటికి వెళ్లిపోయిందని కృష్ణ కుమార్ తెలిపారు.అయితే ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య కొన్ని నెలల తర్వాత తన తీవ్ర ఆరోపణలు చేస్తూ వరకట్న వేధింపుల సెక్షన్ 498ఏ, సెక్షన్ 125 కింద కేసులు పెట్టిందని కృష్ణ కుమార్ తెలిపాడు. ఒక తప్పుడు కేసు వల్ల తన జీవితమంతా నాశనమైందని.. మూడేళ్లుగా తాను న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగట్లేదని భావోద్వేగానికి గురయ్యాడు. ఇక తనకు అన్యాయం చేసిన భార్యకు తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

భార్య తనపై పెట్టిన కేసుకు నిరసనగా అత్తారింటి ముందు ఓ టీ కొట్టును ప్రారంభించాడు.అయితే, ఆ టీకొట్టుకు కృష్ణకుమార్ వినూత్నమైన పేరు పెట్టాడు. అదే భార్య తనపై పెట్టిన వరకట్న వేధింపుల సెక్షన్ 498 ం కేఫ్ పేరుతో టీకొట్టును ప్రారంభించాడు. భార్య పెట్టిన కేసులో మూడేళ్ల పాటు తాను అనుభవించిన బాధను తెలియజేసేలా చేతులకు బేడీలు వేసుకొని టీ అమ్మడం స్టార్ట్ చేశాడు. అంతే కాకుండా టీ షాప్‌లో కొన్న బ్యానర్స్ కూడా ఏర్పాటు చేశాడు. తనకు న్యాయం జరిగే వరకు ఈ టీ మరుగుతూనే ఉంటుందని, 125 కింద ఎంత ఖర్చు ఇవ్వాల్సి వస్తుందో చాయ్ తాగుతూ చర్చించుకుందా రండి అంటూ ఉన్న నినాదాలతో కొన్ని బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేశాడు.

చట్టాన్ని దుర్వినియోగం చేసి తనను తప్పుడు కేసులో ఇరికించిన ప్రాంతంలో టీ అమ్ముతూ నిష్పక్షపాతంగా ఈ న్యాయపోరాటం చేయాలని తాను నిర్ణయించుకున్నట్టు కృష్ణ కుమార్ తెలిపాడు.ఇదిలా ఉండగా ఆయన భార్య మాత్రం అతనిపై తీవ్ర ఆరోపణలు చేసింది. తన భర్త భూమి కొనుగోలు చేసేందుకు తన తండ్రిని డబ్బు అడిగాడని.. దానికి తన తండ్రి నిరాకరించడంతో తనను వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. అందుకే తాను తన పెట్టింటికి వెళ్లిపోయినట్టు చెప్పుకొచ్చింది. తాను కృష్ణకుమార్ నుంచి విడాకులు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని.. కానీ దానికి ముందు భర్త తన తండ్రి నుంచి ఇదువరకు తీసుకున్న అప్పులన్నీ తిరిగి ఇవ్వాలని ఆమె తెలిపింది.మరోవైపు భార్య పెట్టిన సెక్షన్ల పేరుతో కృష్ణకుమార్ ప్రారంభించిన '498ఏ టీ కేఫ్' ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇతని కథ విన్న నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు.

## అంగరంగ వైభముగా స్వామి వారి

# నిత్య కల్యాణం

**సింహాచలం** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల,గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచ రాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన,పుణ్యాహ వచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కంకణ ధారణ నూతన యజ్ఞోపవీత సమర్పణ,జీలకర్రబెల్లం, మాంగళ్య ధారణ,తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు స్వామివారి ప్రసాదాలను అందజేశారు అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నాచారం లో సమస్యలను పరిష్కరించాలని వినతి



నాచారం(ప్రశ్న న్యూస్) నాచారం డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కి నాచారం కు చెందిన ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కో ం ఆర్డినేటర్ ఎరుపుల నాగరాజు వినతి పత్రం అందించారు. నాచారం డివిజన్ లోని అంబేద్కర్ నగర్ బస్తీ కి సంబందించిన స్మశాన వాటిక మరియు బస్తీ సమస్యల పరిష్కరించాలని కోరారు. ఎంపీ నిధుల నుండి డివిజన్ లోని కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్స్, డ్రైనేజీ పైప్ లైన్స్ కొరకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షుడు కొమ్మగాళ్ల నవీన్, సీనియర్ నాయకులు రాగి మోహన్ రెడ్డి, మల్క ప్రకాష్, ఆర్ . కె, శ్రీమూర్తి, బాలు, ఉదయ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో 200 మందితో కలిసి కాంగ్రెస్‌లోకి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు**

**- కట్కూరి శ్రీనివాస్ చేరిక**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు కట్కూరి శ్రీనివాస్ తన అనుయాయులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సమక్షంలో పార్టీ కండువా కప్పి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం లక్ష్యంగా పనిచేయాలి. గతంలో కాంగ్రెస్‌లో పనిచేసినవారు తిరిగి స్వంత గూటికి రావాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని కలిగిస్తున్నాయి," అని పేర్కొన్నారు. అనంతరంకట్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఇది నా స్వగృహంలోకి తిరిగి వచ్చినట్లే. గతంలో నేను కాంగ్రెస్ తరఫున ఎంపీటీసీగా గెలిచి పని చేశాను. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ లో చేరడం ఆనందంగా ఉంది. ప్రజల కోసం మరింతగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాను," అని తెలిపారు. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారిలో కముటాల వేణు, కముటాల రాజు, తాటికొండ అనిల్, ఎర్రబెల్లి రాజశేఖర్, వంగర కిరణ్ వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమా లక్ష్మీరాజం, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధైత్ కుమార్, కృష్ణ, నాగరాజు, తోట రాజు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింంహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం



మేడ్చల్( ప్రశ్న న్యూస్) గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని నర్సింహా రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రయాణం ఇక్కడితోటే ఆగకూడదని పై చదువులు చదవాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థుల భవిష్యత్తు మారాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డా. ఏ మోహన్ మాట్లాడుతూ ఇంజినీర్లు అయిన వాళ్లు ఏదైనా సాధించగలరని, ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా నిలబడాలని, సమాజానికి ఎల్లపుడు మేలు చేయాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ, తమ నైపుణ్యానికి సృజనాత్మకతను జోడించాలని, విద్యార్థులు ఉద్యోగాల్లోనే కాకుండా వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చి సమాజానికి ఉపయోగపడే సంస్థలు స్థాపించి పారిశ్రామిక వేత్తలయ్యే దిశ గా ప్రయత్నం చేయమని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె నర్సింంహారెడ్డి, కార్యదర్శి శ్రీ జె త్రిశూల్ రెడ్డి, కోశాధికారి జె త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా??ఏ మోహన్, ప్రిన్సిపాల్ డా?? ఆర్ లోకనాథం విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట కు పోటెత్తిన భక్తులు





యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్టకు పోటెత్తిన భక్తులు, దర్శనానికి గంటల తరబడి నిరీక్షణ యాదగిరిగుట్టకు శనివారం భారీగా తరలివచ్చిన భక్తులు వేసవి సెలవులు ముగింపు తో ఆలయ పరిసరాల్లో పెరిగిన రద్దీ ధర్మదర్శనానికి సుమారు రెండు గంటల నిరీక్షణ ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంటల సమయం భక్తుల సౌకర్యార్థం ఆలయ యంత్రాంగం ప్రత్యేక చర్యలు ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీనితో ఆలయ ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. వేసవి సెలవులు ముగింపుతో కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా వస్తున్నట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో కొండ కింద ఉన్న ఆధ్యాత్మిక వాడలోని రహదారులు, వాహనాలు నిలిపే ప్రదేశాలు, వ్రత మండపం, పవిత్ర పుష్కరిణి ప్రాంతం, ఇతర విశ్రాంతి మండపాలు భక్తులతో నిండిపోయాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని, కొండపైకి వాహనాలను పరిస్థితిని బట్టి, క్రమపద్ధతిలో అనుమతిస్తున్నారు. స్వామివారి ధర్మ దర్శనం కోసం భక్తులు దాదాపు రెండు గంటల పాటు వేచి ఉండాల్సి వస్తుండగా, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంటల సమయం పట్టింది. ఆలయానికి చేరుకున్న భక్తులు వివిధ ఆర్జిత సేవల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సౌకర్యాలు కల్పిస్తున్నారు.

## గంధమల్ల రవి కుంటుబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి

**- బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్.**



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వ్యక్తిగత కార్యదర్శి గంధమల్ల రవి ఆత్మహత్య పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి డిమాండ్. చేశారు. ఆయన ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనను పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఆయన ఎందుకు ఉరివేసుకోవాల్సి వచ్చిందో అర్థం కావడం లేదు. రాత్రికి రాత్రి మృత దేహాన్ని తహసీల్దార్ తో పంచనామా చేయించడమేంటని అన్నారు. అధికారులు, పోలీసులపై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒత్తిడి తీసుకువచ్చారని తమకు సమాచారం ఉందని అన్నారు. రాత్రికి రాత్రే మృత దేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం పట్ల బీర్ల అయిలయ్య సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఆత్మహత్య నా.. హత్య నా అధికారులు విచారణ చేపట్టాలని నిగ్గు తేల్చాలని అన్నారు. . దీనిపై సమగ్ర విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఆయన కుటుంబానికి రూ. 5 కోట్లు నష్టపరిహారం చెల్లించాలి, మృతుడు కూతుర్ల చదువు, వివాహం బాధ్యత ను ఎమ్మెల్యే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ మాజీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, నాయకులు సయ్యద్ బాబా, పెరబోయిన సత్యనారాయణ, కొన్యాల నరసింహ రెడ్డి, గృదపాక క్రాంతి, సారాజి రాజేష్, దావూద్, యాకుబ్, దండెబోయిన వీరేష్, వాసం రమేష్, లింగం, ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ సైనికుడు మురళీ నాయ్ కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఆర్థిక సహాయం

ఆపరేషన్ సిందూర్ లో వీర మరణం పొందిన అగ్నివీర్ సైనికుడు శ్రీ మురళీ నాయక్ కుటుంబాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించి రూ. 25 లక్షలు ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఉదయం మురళీ నాయక్ తల్లితండ్రులకి పవన్ కళ్యాణ్ పంపించిన రూ. 25 లక్షల చెక్కును తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ కల్లి తండాకు వెళ్ళి అందచేశారు. ఈ కార్యక్రమంలో అహుడ ఛైర్మన్ టి.సి.వరుణ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జనసేన పార్టీ నేతలు పత్తి చంద్రశేఖర్, కాయగూరల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఛీఫ్ ను కలిసిన మంత్రి శ్రీహరి



**హైదరాబాద్** గాంధీ భవన్ లో పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో మంత్రి వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నాకు మంత్రి పదవి ఇచ్చినందుకు బాధ్యత గా నిర్వహిస్తా. నాకు మంత్రిగా అవకాశం ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి,పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు జీవితాంతం రుణపడి ఉంటా. నేను చచ్చే వరకు ప్రజల్లో ఉండి, ప్రజలకు సేవ చేస్తా మక్తల్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.రాహుల్ గాంధీ ఆలోచన మేరకే రాష్ట్రంలో కులగణన చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. రాజాకీయల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. నేను మంత్రి కావడానికి బహబూబ్నగర్ ఎమ్మెల్యేలందరు సపోర్ట్ చేశారు...వారికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.

## వేములవాడ పట్టణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో పలు పనులకు శ్రీకారం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని 5, 6, 9, 10 వార్డుల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు,ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్లు హాజరయ్యారు.

**- ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు**

గత పది సంవత్సరాల్లో లోపాలు ఉన్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తోందని తెలిపారు. నాంపల్లిలో మహిళా సంఘ భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినట్టు చెప్పారు."ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల మాట వింటూ పాలన సాగుతోంది. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాం," అని తెలిపారు.కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం,రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్నం బియ్యం పంపిణీ, భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం పంపిణీ వంటి కార్యక్రమాలను వివరించారు.వేములవాడ పట్టణ రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే రూ.47 కోట్లు మంజూరు చేశామని,శనివారం నాడు 40 మందికి నష్టపరిహారం అందజేశామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, రెండవ బ్రిడ్జి నిర్మాణం త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు లేని వారు ఆందోళన చెందవద్దని, తదుపరి విడతలో ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా వేములవాడ పట్టణం,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

**ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం గాయపడి సోమాజిగూడ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జనగామ శాసనసభ్యులు పల్లారాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు.**

**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)**



## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం

**చెన్నూరు** మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి గజ్వేల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించారు. వివేక్ మాట్లాడుతూ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషం. ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు. నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను. ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది. అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివ్రుద్ది చేస్తాను. ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు. నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానని అన్నారు.ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది. నేను విద్య పైన దృష్టి పెట్టి సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయి. నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

# నిజమైన సక్సెస్ అంటే అదే..
## సమంత ఇంట్రెస్టింగ్ కామెంట్స్

టాలీవుడ్ అగ్ర నటి సమంత సక్సెస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. గతంలో తానకి విజయాలంటే కేవలం సినిమాల విజయాలు, స్టార్‌డమ్ అని భావించేదాన్నని అయితే ఇప్పుడు తన దృష్టిలో స్వేచ్ఛ అనేదే అసలైన సక్సెస్ ఆమె స్పష్టం చేశారు.ఈ విషయంపై ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సమంత మాట్లాడుతూ.. విజయానికి నిర్వచనం ఏమిటని అడిగితే నేను వెంటనే స్వేచ్ఛ అని చెబుతాను. నిరంతరం అభివృద్ధి చెందడం, పరిణతి సాధించడం, దేనికీ బందీగా ఉండకపోవడమే నా దృష్టిలో నిజమైన స్వేచ్ఛ. అదే అసలైన విజయం అని సమంత వివరించారు. ప్రస్తుతం తాను చేస్తున్న పనులు తనకు ఎంతో ఉత్సాహాన్నిస్తున్నాయని, వాటిని పూర్తి చేయడం కోసం ప్రతిరోజూ ఎంతో ఆనందంగా నిద్రలేస్తున్నానని ఆమె తెలిపారు. బహుశా నా చుట్టూ ఉన్నవారు గతంతో పోలిస్తే నేను ఇప్పుడు విజయం సాధించలేదని అనుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత దృష్టిలో నేను గతం కంటే ప్రస్తుతం ఎక్కువ సక్సెస్‌గా ఉన్నాను అని సమంత తెలిపారు. ప్రస్తుతం రక్త బ్రహ్మాండ్ అనే సినిమాలో నటిస్తున్న సమంత ఇటీవల 'శుభం' అనే చిత్రంతో నిర్మాతగా కూడా మారిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో అతిథి పాత్రలో మెరిసిన సమంత, ఇప్పుడు 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలోనే మరిన్ని వరుస చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వస్తానని ఆమె అభిమానులకు హామీ ఇచ్చారు.



# మళ్లీ వాయిదా పడిన
## 'కుబేర' ట్రైలర్..

టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం కుబేరా. ధనుష్, నాగార్జున, రష్మిక మందాన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ట్రైలర్‌ను మొదటగా జూన్ 13న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరగడంతో ట్రైలర్ విడుదల వాయిదా వేసి జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించింది. అయితే తాజాగా జూన్ 14న కూడా ట్రైలర్ విడుదలను వాయిదా వేసినట్లు తెలిపింది. ఈ సినిమా ట్రైలర్‌ను జూన్ 15న జరుగబోతున్న కుబేర గ్రాండ్ ప్రీ-రిలీజ్



# దంగల్ చిత్రాన్ని పాకిస్తాన్‌లో
## అందుకే విడుదల చేయలేదు..
### అమీర్ ఖాన్ కామెంట్స్ వైరల్



బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా %=. ా%. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై ఆయన తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తినే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను.పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ?2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది. కానీ పాకిస్తాన్‌లో మాత్రం రాజకీయ కారణాల వలన విడుదల కాలేదు

### బిందు మాధవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన
# 'దండోరా' టీమ్

టాలీవుడ్ కథానాయిక బిందు మాధవికి 'దండోరా' చిత్ర బృందం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. 'కలర్‌ఫోటో', 'బెదురులంక 2012' వంటి చిత్రాలతో సూపర్‌హిట్‌లు అందుకున్న లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ సినిమాను రవీంద్ర బెనర్జీ ముప్పనేని నిర్మిస్తుండగా.. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బిందు మాధవి, శివాజీ, నవదీప్‌తో పాటు నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, రాధ్య, సింగర్ అదితి భావరాజు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమాలో నటిస్తున్న కథానాయిక బిందు మాధవి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఆమెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. మూవీ నుంచి కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఇక ఈ చిత్రంలో బిందు మాధవి శ్రీలత అనే బలమైన పాత్రలో పోషిస్తున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. చాలా రోజుల తర్వాత తెలుగు సినిమాలో బిందు మాధవి నటిస్తుండటంతో ఈ సినిమాలో తన రోల్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.



# శ్రీలీల బర్త్ డే స్పెషల్..
## సర్‌ప్రైజ్ ఇచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ టీం

టాలీవుడ్ టాప్ హీరోయిన్స్‌లో ఒకరిగా ఉన్న శ్రీలీల ప్రేక్షకులకి ఎలాంటి ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ వరుస సినిమాలతో తెగ రచ్చ చేస్తుంది. గత ఏడాది ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధమాకా విజయంతో శ్రీలీలకి చాలా ఆఫర్స్ వచ్చాయి. టాలీవుడ్‌లో ఒకానొక సమయంలో ఏకంగా అర డజను సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. ఇప్పటికి కూడా శ్రీలీల చేతిలో ఏకంగా మూడు నాలుగు సినిమాలు ఉన్నాయి. ఇటీవల కోలీవుడ్ నుంచి కూడా ఆఫర్‌ను సొంతం చేసుకుంది. శ్రీలీల బర్త్ డే కాగా, ఆమెకి ప్రముఖులు, నెటిజన్స్ బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలో ఉస్తాద్ భగత్ సింగ్ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్ ద్వారా బర్త్‌డే విషెస్ తెలియజేసింది. ఈ పోస్టర్‌లో శ్రీలీల చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. చేతిలో కాఫీ కప్ పట్టుకుని నిలుచొని సింపుల్ లుక్‌తో అదరగొడుతుంది. శ్రీలీల లుక్ తన అభిమానులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సెట్‌లో అడుగుపెట్టగా, ఆయనతో పాటు శ్రీలీల కూడా జాయిన్ అయింది. వీలైనంత త్వరగా ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. ప్రస్తుతం శ్రీలీల చాలా బీజీగా ఉంది. ఆమె చేతిలో అరడజను పైగా సినిమాలు ఉన్నాయి. మాస్ మహారాజా రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర', అక్కినేని అఖిల్ సరసన 'లెనిన్', తమిళంలో శివ కార్తికేయన్ సరసన 'పరాశక్తి', హిందీలో కార్తీక్ ఆర్యన్‌కు జోడీగా 'ఆషిఖి 3', కిరీటి రెడ్డి హీరోగా తెలుగు, కన్నడ ద్విభాషా చిత్రం 'జూనియర్' చిత్రాల్లో శ్రీలీల నటిస్తోంది. ఇందులో రెండు మూడు సినిమాలు హిట్ అయిన ఇక శ్రీలీలకి తిరుగు లేదు.



## ఆ కండీషన్‌కి ఒప్పుకోకపోతే ప్రసారం చేయమన్న నెట్‌ఫ్లిక్స్..!



ప్రముఖ నటుడు కమల్ హాసన్ నటించిన థగ్ లైఫ్ చిత్రం జూన్ 5న విడుదలై బాక్సాఫీస్ దగ్గర డిజాస్టర్ అయింది. భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఏ మాత్రం అలరించలేకపోయింది. మరోవైపు ఈ మూవీ కర్ణాటకలో విడుదల కాకపోయే సరికి భారీ నష్టాలు చవి చూసింది. 'థగ్ లైఫ్' సినిమా గురించి అది విడుదలైన రెండు మూడు రోజులకే జనాలు మాట్లాడుకోవడం మానేశారు. కమల్ గత చిత్రం భారతీయుడు 2 భారీ డిజాస్టర్ అయింది అనుకుంటే దానికన్నా పెద్ద డిజాస్టర్‌గా థగ్ లైఫ్ నిలిచింది. ఈ చిత్రంలో సింబు, జోజు జార్జ్, త్రిష, అభిరామి, నాజర్ వంటి అగ్ర నటులు నటించారు.మణిరత్నం దర్శకత్వం వహించిన థగ్ లైఫ్ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతం అందించారు. అయితే 'నాయకుడు' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత మణిరత్నం, కమల్ హాసన్ కాంబినేషన్లో వచ్చిన ఈ చిత్రం సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తుందని అందరు అనుకున్నారు. కాని ఏ మాత్రం అలరించలేకపోయింది. విడుదలైనప్పటి నుంచి నెగిటివ్ టాక్ రావడంతో 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. వారం రోజుల్లో కూడా 100 కోట్ల మార్క్ దాటలేకపోవడంతో ఈ చిత్రం డిస్ట్రిబ్యూటర్లకు కూడా నష్టాలను మిగిల్చింది.ఇక ఈ మూవీకి సంబంధించి 130 కోట్లకు ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసింది.

### దర్శకుడిగా రాహుల్ రామకృష్ణ..
# సరికొత్త ప్రయాణానికి శ్రీకారం!



తెలుగు సినీ ప్రేక్షకులకు తనదైన సహజమైన నటన, కామెడీ టైమింగ్‌తో సుపరిచితుడైన నటుడు రాహుల్ రామకృష్ణ ఇప్పుడు సరికొత్త ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. 'అర్జున్ రెడ్డి', 'భరత్ అనే నేను', 'జాతిరత్నాలు' వంటి విజయవంతమైన చిత్రాల్లో కీలక పాత్రలు పోషించి విశేష ప్రేక్షకాదరణ పొందిన ఆయన, ఇప్పుడు దర్శకుడిగా మారి మెగాఫోన్ పట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఈరోజు ఉదయం ఒక పోస్ట్ పెట్టారు. "దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించండి" అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగా వ్యవహరించనున్నారని సమాచారం. ఇక, పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న తాజా సమాచారం ప్రకారం, రాహుల్ రామకృష్ణ తన తొలి దర్శకత్వ ప్రయత్నానికి సంబంధించిన కథను ఇప్పటికే పూర్తిచేశారు. ప్రస్తుతం ఈ సినిమా కోసం నటీనటుల ఎంపిక ప్రక్రియను కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది.

# నీట్ 2025 ఫలితాల్లో కరీంనగర్ నారాయణ విద్యార్థుల అద్భుత ప్రదర్శన




మంథని ( ప్రశ్న న్యూస్) శనివారం వెలువడిన నీట్ 2025 ఫలితాలలో కరీంనగర్ నారాయణ విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. అత్యుత్తమ మార్కులతో జాతీయ స్థాయిలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఈ ఏడాది ఫలితాలలో సాయిని సాయిచంద్ 487 మార్కులు సాధించి తన సత్తా చాటగా, అనక మల్ల జగదీష్ 406, బూర సంస్కృత 376, మరియు కే సంజీవ్ 362 మార్కులతో అద్భుతమైన ఫలితాలను నమోదు చేశారు. తక్కువ విద్యార్థులతోనే నారాయణ సాధించిన ఈ గొప్ప విజయం, వారి నాణ్యమైన విద్యాబోధనకు నిదర్శనం...డీన్ రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి సారథ్యంలో నారాయణ విద్యార్థులు ఇటీవల వెలువడిన జాతీయ స్థాయి పరీక్షలన్నింటిలోనూ అత్యుత్తమ మార్కులు సాధిస్తూ వస్తున్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, నిత్యం గురువుల ప్రోత్సాహంతో నీట్, మెయిన్స్, అడ్వాన్స్డ్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థుల నిరంతర కృషి, గురువుల అంకితభావం, మరియు యాజమాన్యం అందించే పూర్తి సహాయ సహకారాలు ఈ విజయానికి మూలస్తంభాలుగా నిలిచాయి. సమర్థవంతమైన విద్యా విధానం, నిరంతర అభ్యాసం, మరియు విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతులు నారాయణ విద్యాసంస్థలను అగ్రగామిగా నిలబెట్టాయి. ఫలితంగా, విద్యార్థులు జాతీయ స్థాయి పరీక్షల్లో విజయకేతనం ఎగరవేస్తూ, తమ తల్లిదండ్రులకు, సంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తున్నారు. అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులను జిఎం కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోర్ డీన్ ఎన్ నటరాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక బృందానికి యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నాగసానిపల్లి లో బొమ్మ బోడుసు ఆడుతున్న వారి పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి.నిందితుల పట్టివేత



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పాపన్నపేట్ మండలలోని నాగసానిపల్లిలో బొమ్మ బోడుసు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఈరోజు టాస్ఫోర్స్ పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ రైడ్ చేయగా బొమ్మ బోడుసు ఆడుతున్న 13 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఆటలో పాల్గొన్న వారి పై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 14,330/- రూపాయల నగదు అలాగే 3 మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకొని పాపన్నపేట్ పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు %జజూ% ఇన్స్పెక్టర్ శ్రీ.డి. రాజా రెడ్డి తెలిపారు. ఈ విషయం పై జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూముఖ్యంగా యువత ఇలాంటి ఆన్ లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, జూదం, పేకాట ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దు, ఆర్థికంగా నష్ట పోవడంతో పాటు, కేసులు నమోదయ్యితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని కాబట్టి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని తెలియజేశారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాము అని జిల్లా ఎస్పీ తెలియచేశారు.ఈ టాస్క్ లో పాల్గొన్న వారు %జజూ% ఇన్స్పెక్టర్ శ్రీ. డి.రాజా రెడ్డి పిసిలు నాగరాజు, దత్తు, చిట్టిబాబు, %జష్ట్ర%.ప్రశాంత్, బి. ప్రశాంత్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీతో ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం. నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ మున్సిపాలిటీలోని ఒకటో వార్డ్ ఔరంగాబాద్ లోని రేషన్ షాపును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. మూడు నెలల సన్న బియ్యం జూన్ నెలలోనే సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున అధికారులు సన్న బియ్యం పంపిణీలో జాప్యం చేయరాదని వేగవంతం చేయా లన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూసన్న బియ్యం పంపిణీ కార్యక్రమం గతంలో ఎన్నడు లేని విధంగా దేశంలో ఎక్కడ పంపిణీ చేయని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని నిరుపేదలకు ఈ సంవత్సరం ఉగాది పర్వదినం నుండి ప్రారంభం కావడంతో జిల్లాలో సన్న బియ్యం తీసుకుంటున్న ప్రతి నిరుపేద కుటుంబాలలో సంబరాలు నెలకొన్నాయని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,16,716 రేషన్ కార్డులు ఉన్నాయని. వీటి ద్వారా నెలకు 520 %ఖీ% షాపుల ద్వారా సుమారు 4,522 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మూడు నెలల కోటా కలిపి మొత్తం 13,922 మెట్రిక్ టన్నులు అవసరం. ఇందులో 8,800 మెట్రిక్ టన్నులు (సుమారు 65%) ఇప్పటికే జిల్లాలోని 7 %మీూౘా% స్టోరేజ్ పాయింట్ నుంచి 520 %ఖీ% షాపులకు తరలించబడిందన్నారు.మూడు నెలలకు సరిపడా బియ్యం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగించనున్నారు. మూడు నెలల బియ్యాన్ని తీసుకున్న ప్రతి నిరుపేద కుటుంబం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని వివరించారు.పేదల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం ఎంతో గొప్ప విషయమని నిరుపేద కుటుంబాల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సు



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) మెట్ పల్లి మండ ల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పట్టణానికి సంబంధించిన ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు మరియు ఫిర్యాదులు ఎమ్మార్వో కు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు ఎర్రోల్ల హనుమండ్లు , యామ రాజయ్య, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుజెట్టి లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుల్లూరు వెంకటేష్, బొడ్ల ఆనంద్, పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో ఏండ్లు పనిచేసినా పదవి ఇయ్యలే..

- ఉపసర్పంచ్ అయితే అవిశ్వాసం పెట్టిండ్లు
- పుట్ట మధును విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలే
- హెూదాను గౌరవించి మేం మాట్లాడుతాం
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్‌గౌడ్

మంథని ( ప్రశ్న న్యూస్) అనేక సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తే ఏనాడు ఏ పదవికి అవకాశాలు కల్పించలేదని మంథని మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ అన్నారు. శనివారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ శ్రీపాదరావు హయాంలో తాను అనేక ఏండ్లు కాంగ్రెస్ పార్టీలో పని చేశానని, ఏనాడు తన సేవలకు గుర్తింపు ఇయ్యలేదన్నారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం వస్తే ఆనాడు తనపై కుట్రలు చేసి అవిశ్వాసం పెట్టారని, ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత మంత్రి అవిశ్వాసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తనను ఉపసర్పంచ్ పదవి నుంచి తొలగించాలని కుట్రలు చేసి క్యాంపులు పెడితే కనీసం అడ్డుకోలేదని ఆయన అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులను గుర్తింపు ఉండని, వాళ్లకు పదవులు ఇవ్వరని కేవలం ఆ కుటుంబానికే పదవులు కావాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మాట్లాడితే కమాన్‌పూర్‌కు చెందిన ఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్ట మధును ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నాడని అన్నారు. నియోజకవర్గంలో ఒక బీసీ నాయకుడిగా ఎదిగి ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేశారనే విషయాన్ని గుర్తించాలన్నారు. పదేండ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశారని ఆయన గుర్తు చేశారు. తన వెంట ఉండే నాయకులకు పదవులు అందించిన ఘనత పుట్ట మధుకే దక్కిందన్నారు. తాము ఏనాడు మాట్లాడినా హెూదాను గౌరవించామే కానీ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి కించపర్చలేదన్నారు. ప్రతిపక్ష హెూదాలో ప్రశ్నించే హక్కు ఉంటుందని, ప్రశ్నించినవారిపై బురదజల్లడం, అవమానపర్చేలా మాట్లాడటం సరికాదన్నారు. భీఆర్ఎస్ పార్టీ నాయకులు తగరం శంకర్‌లాల్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఏం చేశారని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారని, అసలు మీ నాయకుడు ఏం చేశాడని ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. శ్రీపాదరావు మరణాంతరం శ్రీధర్‌బాబును తీసుకువచ్చి ఎమ్మెల్యేను చేశాడనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. ఇదే విషయాన్ని మీ నాయకుడి అడిగి తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు. నియోజకవర్గంలో 75ఏండ్ల స్వాతంత్ర్యంలో ఒక వ్యక్తిని ఎమ్మెల్యే చేసి తాను ఎమ్మెల్యే అయిన చరిత్ర పుట్ట మధూకర్‌దేనని ఆయన అన్నారు. ఒకే కుటుంబానికి పదవులు వస్తే సంబరాలు చేసుకోవడమేనా మీకు పదవులు వద్దా అనే రీతిలో పుట్ట మధు మాట్లాడితే దాన్ని అర్థం చేసుకోకుండా మాట్లాడటం సిగ్గు చేసు అన్నారు.

ఎంతో మంది సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని, కనీసం వాళ్లకు పదవులు అందించడం లేదంటే మీకు ఏం చేశాడని ఎదురు ప్రశ్నించడంలోనే అర్థం అవుతుందన్నారు.

బానిసలకు అవమానం, గౌరవం అంటే తెలియదనే విషయాన్ని కాంగ్రెస్ నాయకులు రుజువు చేస్తున్నారని ఆయన విమర్శించారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలనే గొప్ప ఆలోచన, ఆకాంక్షతో పుట్ట మధు ముందుకు సాగుతున్నాడనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన అన్నారు.



## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును అందజేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) శనివారం రామాయంపేట మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త పరుపుగాళ్ల. నర్సింలు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో పార్టీ ప్రమాద బీమా పథకం కింద 2 లక్షల రూపాయల చెక్కును మంజూరు చేపించి బాధితుడి భార్య పరుపుగాళ్ల. లావణ్యకు మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ,గ్రామా స్థాయి నుంచి పార్టీని పటిష్టపర్చడంలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుంది అని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్షపతి, మాజీ ఎంపిటిసి హైమద్, రామయంపేట మండల యూత్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, నాయకులు మార్కుధాత్తు, పోచమల. ఐలయ్య, మల్లేశం, రాములు, అసనుద్దీన్, నాగర్జున్ ,కృష్ణ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు



శంషాబాద్ (ప్రశ్న న్యూస్) క్షయ నిర్మూలనలో భాగంగా ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ నినాదంతో క్షయ వ్యాధిని తరిమికొట్టి క్షయ రహిత సమాజ స్థాపనే అంతిమ లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామని రాజేంద్రనగర్ టీబీ యూనిట్ సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్ వైజర్ మహ్మద్. రహీం




తెలిపారు. రాష్ట్ర క్షయ నియంత్రణధికారి డాక్టర్. ఎ. రాజేశం ఆద్వర్యంలో జిల్లా క్షయ నియంత్రణాధికారి పర్యవేక్షణలో క్షయ నిర్మూలనలో భాగంగా ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ నినాధంతో శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని నర్కోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన క్షయ నిర్ధారణ శిభిరంలో 120 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రహీం తెలిపారు. ఈ పరీక్షల్లో తెమడ (కళ్ళె శాంపిల్స్) సేకరించి ట్రూనాట్ పరీక్షలతో పాటు ఎక్స్-రే లు తీయడం జరిగిందని తెలిపారు. వీరిలో ఎవరికైనా క్షయవ్యాది నిర్ధారణ జరిగిన యడల వెంటనే తమ సిబ్బంది పర్యవేక్షణలో చికిత్సలను ప్రారంభించి కోర్సు పూర్తయ్యే వరకు రోగులకు తమ సేవలు అందుభాటులో ఉంటాయని తెలిపారు. అలాగే రోగులు మందులు వాడే సమయంలో మంచి బలమైన పౌష్టికాహారం తీసుకోవలసి ఉందని, దీనికై మందులు వాడే కాలానికి నెలకు రూ.500 రోగుల అకౌంట్లలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. దివ్య, డాక్టర్ సౌజన్య, డాక్టర్. అనూప్, మధుబాబు, అనురాధ, పూర్ణిమ, సుమిత్ర, రాణీ, ల్యాబ్ టెక్నిషియన్. సోని ఆశవర్కర్లు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్) మెట్ పల్లి పట్టణ 21,22,23 వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు అందుకు సంబంధించిన ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు హాజరై టెంకాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను ఇటీవల అందజేశారు అందులో భాగంగా శనివారం లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరు త్వరగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం అన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడమే కాకుండా అర్హులైన లబ్ధిదారులు అందరికీ కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేపట్టిందన్నారు కావున అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి ఎర్రోళ్ల హనుమాన్లు యామ రాజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదాతలకు సన్మానం



మెట్ పల్లి (ప్రశ్న న్యూస్)ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి లోని అమ్మా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉత్తమ రక్త దాతల అనుసంధాన కర్తలను ఘనంగా సన్మానించారు.ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరోజు 38000 మందికి రక్తం అవసరం అవుతుంది. ఆ రక్తాన్ని ఎటువంటి కృత్రిమ పరికరాలతో తయారు చేసేది కాదు, ఒక మనిషి నుండి మరొకరికి స్వయంగా రక్తాన్ని తీసి పేషెంట్ కు ఎక్కించడం జరుగుతుంది.అలాంటి రక్తాన్ని అవసరం అయినప్పుడు రక్తం దాతలను పంపించే రక్త దాతల అనుసంధాన కర్తలను అమ్మ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి లు సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ గంగా సాగర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఎలాంటి అనుమానాలు, అపోహలు లేకుండా రక్తదానం చెయ్యవచ్చు అని, ప్రజలలో రక్తదానం పట్ల అవగాహన కల్పించడం కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరుపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించి సన్మానించారు.

# గాంధీ ఆస్పత్రిలో నీటి కొరత రోగుల అవస్థలు

- తాగునీరు కూడా లేని ఆసుపత్రి నిర్వహణ
- ప్రభుత్వం కోట్లు నిధులు ఇచ్చిన అన్ని దుర్వినియోగమే
- పేదవారికి వైద్యం అంటే అధికారులకు ఇంత అలుసా
- నీళ్లు కూడా అందించకుంటే ఇక వైద్యం పరిస్థితి ఏమిటో
- ఆరోగ్యశాఖ మంత్రి స్పందించకపోవడం పై వివాదాలు








**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** పేదవాళ్ల కు వైద్యమంటే అందరికీ అలుసుగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రులలో జీతాలు మాత్రం లక్షలలో ఇస్తారు వాళ్లతో సేవలు మాత్రం తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందుతోంది. ప్రైవేటు ఆసుపత్రిలో జీతం తక్కువ సేవలు ఎక్కువ. అదే ప్రభుత్వ ఆసుపత్రిలో జీతం ఎక్కువ సేవలు తక్కువ అన్నట్లుగా మారింది పరిస్థితి. గాంధీ ఆసుపత్రిని నీటి కొరత వెంటాడుతుంది సరైన నీటి సదుపాయం ఏర్పాటు చేయకపోవడంతో రోగులు వాళ్ళ బంధువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉపయోగించడానికి బోర్ నీరు గత కొంతకాలంగా సరిగ్గా అందక మూత్రశాలలు కంపు కొడుతున్నాయి. రోగులు మూత్రశాలకు వెళ్లాలంటే నీళ్లు లేని పరిస్థితి నెలకొన్నది దానితోపాటు వాళ్ళ బంధువులు కూడా వెళ్లలేక నీటి సౌకర్యం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది తప్పని పరిస్థితులలో వెళ్లి నీళ్లు పోయకపోవడంతో దుర్గంధం వ్యాపిస్తుంది. నీటి సౌకర్యం ఉన్నప్పుడే శానిటేషన్ సిబ్బంది సరిగ్గా శుభ్రపరచక కంపుకొడతాయి ఇక నీరు లేకపోవడంతో వాటి పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇంత జరుగుతున్న అధికారులు స్పందించి నీటి సరఫరా పూర్తిస్థాయిలో అయ్యే విధంగా చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మోటార్ల మరమ్మత్తులు చేయించకపోవడం వాటర్ లీకేజీ అరికట్టకపోవడంతో నీరు వృధా అవుతుందని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెయింటెనెన్స్ సరిగ్గా చేయకపోవడం వలన గాంధీ ఆసుపత్రి పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతుందని తెలంగాణ వ్యాప్తంగా లక్షల మంది పేద రోగులు ఇక్కడికి వస్తుంటారు. వైద్య సేవలు కూడా సరిగ్గా లేక అంతంత మాత్రమే వైద్యం అందుతున్న దానికి తోడు సౌకర్యాలు కూడా లేకపోవడంతో రోగుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ కోసం కోట్ల నిధులు విడుదల చేస్తున్న అధికారులు వాటిని దుర్వినియోగం చేయడంతో పాటు రోగులకు సరైన సౌకర్యాలు అందించడం లేదని రోగుల పేరుతో వస్తున్న అనేక ఆసుపత్రిలోని సామాగ్రిని సైతం పక్కదారి పట్టిస్తున్నారని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో చాలావరకు రోగులకు సంబంధించిన మెడికల్ కిట్లను వంట మందులను పక్కదారి పట్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి ఇలా పక్కదారి పట్టిస్తూ కొంతమంది అధికారులు కోట్లు గడిస్తున్నారు. విజిలెన్స్ వ్యవస్థ లేకపోవడంతో అక్కడ అక్రమాలు చేస్తే పట్టించుకునే దిక్కే లేకుండా పోయింది ఒకపక్క వైద్య సేవలు సరిగలేక మరోపక్క సౌకర్యాలు లేక ప్రభుత్వ ఆసుపత్రులు అంటేనే జంకే పరిస్థితి నెలకొన్నది వైద్య సిబ్బంది కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో రోగులు గంటలకు నిలబడే ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గాంధీ ఆసుపత్రి దుస్థితిని సక్రమంగా చేయాలని అక్రమంగా రోగుల కు సంబంధించిన సామాగ్రిని దోచుకు తింటున్న అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డెక్కిన సాకేత్ నివాస బాధితులు

- సాకేత్ బిల్డర్ అక్రమాలకు వ్యతిరేకంగా ధర్నా
- హెచ్ఎండిఏ లే అవుట్ ను నిబంధనల ప్రకారం త్వరగా పూర్తి చేయాలని ఆందోళన
- సాకేత్ భూసత్వ ఫేస్ వన్, సాకేత్ ప్రణామం వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్




**మేడ్చల్ ( ప్రశ్న న్యూస్)** సాకేత్ బిల్డర్స్ అక్రమాలను నిరసిస్తూ సాకేత్ భూసత్వ వెల్లాలా యజమానులు సాకేత్ ప్రణామం వయోవృద్ధులు సంయుక్తంగా ధర్నాకు దిగారు. సాకేత్ లో భారీ ర్యాలీ నిర్వహించి సాకేత్ కార్యాలయం ముందు ప్ల కార్డులు పట్టుకొని సాకేత్ బిల్డర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సాకేత్ నివాసితులు మాట్లాడుతూ సాకేత్ బిల్డర్ చెప్పిన మాయమాటలకు విల్లాలుకొని మోసపోయామని, ప్రాజెక్టు మొదలై 14 ఏళ్లు గడిచిన సాకేత్ లో ప్రాథమిక సౌకర్యాలు అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. హెచ్ఎండిఏ లేఔట్ నిబంధనలను ఉల్లంఘించారని, ఈ విషయంపై సాకేత్ బిల్డర్ ను ప్రశ్నిస్తే విల్లాల యజమానులపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారని ఆరోపించారు. సాకేత్ లో మంచినీటి సౌకర్యం కోసం రూ.75 వేల నుండి లక్ష రూపాయల వరకు ప్రతి విల్ల యజమాని నుండి వసూలు చేసి కలుషిత నీరు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. మెయింటెనెన్స్,చార్జెస్ వివరాలు తెలపమని, నిజమైన బిల్లులు చూపమని, ఎన్నిసార్లు అడిగినా బిల్డర్ స్పందించడం లేదన్నారు. ఓపెన్ ప్లాట్ ప్రాజెక్టును గ్రేట్ కమ్యూనిటీ ప్రాజెక్టులో చట్ట విరుద్ధంగా విలీనం చేయడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ప్రాజెక్టు 14 సంవత్సరాల కింద ప్రారంభం అయినప్పటికీ 2025 ఏప్రిల్ వరకు బిల్డర్ ఎస్టిపి స్థాపనకు అనుమతి తీసుకోలేదని, కానీ ఎస్టిపి నిర్వహణ పేరుతో నిర్వాసితుల నుండి లక్షల రూపాయలు వసూలు చేశాడని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాల నుండి బిల్డర్ ఎస్టిపి నీటిని సమీపంలోని చెరువులోకి కాలీ ప్రదేశాల్లోకి వదులుతున్నారని, దీనివల్ల కమ్యూనిటీ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని ఆరోపించారు. ఈ విషయంలో పిసిబికి సైతం ఫిర్యాదు చేశామని, హెచ్ఎంటి నిబంధనలకు అనుగుణంగా కాంపౌండ్ వాల్ ను నిర్మించాలని, వాకింగ్ ట్రాక్, మురుగు నీటి ట్యాంక్, నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతి ప్రణామం ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రంగారావు, వల్లభేంద్రారెడ్డి, ప్రసాద్ రావు, భూసత్వ ఫేస్ 1 విల్లాల యజమానులు పాల్గొన్నారు.

# మయూర హెూటల్ అల్పాహారంలో ఈగలు

- ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న యాజమాన్యం
- ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లోపం
- తక్షణమే మయూర హెూటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు : గజ్జెల లక్ష్మణ్ డిమాండ్










**కరీంనగర్(ప్రశ్న న్యూస్)** నాసిరకం ఆహార పదార్థాలతో హెూటల్స్ నిర్వహిస్తూ భారీగా ధరలు పెట్టి ప్రజలను నడ్డి విరుస్తూ నాణ్యతలేని నాసిరకం ఆహార పదార్థాలను అమ్ముతున్న హెూటళ్లపై చర్యలు తీసుకోవడంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు పూర్తిగా విఫలం చెందుతున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రముఖ మయూర హెూటల్‌లో శుచి, శుభ్రతా లోపాలు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. తాజాగా టిఫిన్ కూరలో ఈగలు కనిపించడం గమనించిన వినియోగదారులు ఆశ్చర్యంతో పాటు ఆగ్రహం వ్యక్తం చేశారు. “నిత్యం వేలాది మంది భోజనం చేసే ఈ స్థాయిలోని హెూటల్లో ఈ స్థాయి నిర్లక్ష్యం ఏమిటి.?” అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. “ఇది కేవలం మయూర హెూటల్ యాజమాన్యం నిర్లక్ష్యమే కాదు, ప్రజా ఆరోగ్యంపై జరిగే దాడి. ఫుడ్ సేఫ్టీ అధికారుల నిర్లక్ష్యం, వ్యవస్థాపిత లోపాలకు ప్రతిబింబం. ప్రజలు నిత్యం అల్పాహారం, భోజనం చేసే ఇలాంటి హెూటళ్లలో శుభ్రత పాటించకపోతే, దీనిని సహించలేం” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “లాభాల కోసం ప్రజల ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టే వ్యవహారం ఎంత ప్రమాదకరమో అధికార యంత్రాంగం గ్రహించాలని అధికారుల బాధ్యత రహిత్యంతో ఓటర్ల నిర్వహణ అస్తావ్యస్తంగా మారుతుంది. మాయూర హెూటల్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రజలతో కలిసి మా ఉద్యమం మొదలవుతుంది. ఇది కేవలం ఒక హెూటల్ సమస్య కాదు ు ప్రజల హక్కులకు గౌరవం చూపించాలన్న డిమాండ్” అని గజ్జెల లక్ష్మణ్ హెచ్చరించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా అన్ని హెూటళ్లపై సమగ్ర తనిఖీలు జరిపి, నాణ్యత ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. “ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసం చులకన చేసి చూడటం మూలంగా అనేక మంది అనారోగ్యానికి లోనవుతున్నారు. దీనిపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించకపోతే, ప్రజల్లో విశ్వాసం పూర్తిగా కోల్పోతారు” అని స్పష్టం చేశారు. ఈ ఘటనతో మయూర హెూటల్‌పై ప్రజల్లో ఆగ్రహావేశం వ్యక్తమవుతుండగా, ఫుడ్ సేఫ్టీ శాఖ అధికారుల నిద్ర లేచేనా అనే ప్రశ్న ప్రజల్లో ప్రతిధ్వనిస్తుంది.




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588